ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఖ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శుక్రవారం 19 జూలై 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 121 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## 23 నుంచి శాసనసభ సమావేశాలు

జులై 25 లేదా 26వ తేదీల్లో బడ్జెట్



# రాష్ట్రంలో రుణమాఫీ పండగ

-లక్ష వరకు తొలిదశలో రుణాల మాఫీ
-సచివాలయం నుంచి అట్టహాసంగా ప్రారంభం
-పాస్‌బుక్కులే ప్రామాణికం...రేషన్ కార్డులు తనిఖీలకే పరిమితం
-తొలిదశలో 11.5 లక్షల మందికి లబ్ది
-లక్షలోపు రుణాలకు రూ.6,098 కోట్లు జమ
-ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కాంగ్రెస్‌కే సాధ్యం
-హామీ ఇచ్చిన వరంగల్‌లోనే రాహుల్ కృతజ్ఞతా సభ
-సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,జూలై18(అక్షరం న్యూస్):**

రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ సచివాలయంలో ప్రారంభించారు. మొదటి విడతలో భాగంగా రూ.లక్ష లోపు రుణాలను మాఫీ చేయడం కోసం ఏకంగా రూ.6,098 కోట్లను ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేసింది. దీని ద్వారా 11.5 లక్షల మంది రైతులకు లబ్ది కలగనుంది. రెండో విడతలో భాగంగా రూ.లక్షన్నర రుణమాఫీని ఈ నెలాఖరులోపు చేయనున్నారు. ఇక ఆగస్టు నెల దాటక ముందే రూ.2 లక్షల రుణమాఫీని అమలు చేయనున్నారు. రైతుల రుణమాఫీ కోసం మొత్తంగా రూ.31 వేల కోట్లను ఖర్చు చేయనున్నారు. సచివాలయంలో గురువారం రుణమాఫీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పథకం ద్వారా లబ్ది పొందిన వివిధ జిల్లాల రైతులతో సీఎం రేవంత్ రెడ్డి ముఖాముఖిగా వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. పలుచోట్ల జిల్లాల్లో రైతు వేదికల్లో ఉన్న రైతులతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడేలా ఏర్పాట్లు చేశారు. రైతులకు రుణమాఫీపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. తమకు ఆనందంగా ఉందని, పలువురు రైతులు నేరుగా సిఎంకు వివరించారు. పదేళ్లుగా ఎదురుచూస్తున్నామని, ఇలా చేస్తారని ఊహించలేదన్నారు. రుణమాఫీపై సోనియా, రాహుల్ మాటకు కట్టుబడి నిర్ణయం తీసుకున్నామని అన్నారు. వరంగల్ డిక్లరేషన్ మేరకు అమలు చేస్తున్నామని అన్నారు. ఈ క్రమంలో వరంగల్‌లో ఎక్కడైతే రాహుల్ హామీ ఇచ్చారో అక్కడే కృతజ్ఞత సబను ఏర్పాటు చేసి, రాహుల్‌ను ఆహ్వానిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, సిఎస్ శాంతి కుమారి, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ముఖ్యమంత్రి రేవంత రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ మాట ఇస్తే శిలాశాసనమని మరోసారి రుజువైందని అన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ








## తెరుచుకున్న పూరీ రత్నభాండాగారం

ప్రత్యేక పూజలు నిర్వహించిన పర్యవేక్షక కమిటీ
స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపనచిన అధికారులు

పూరీ,జూలై18: పూరీ జగన్నాథుడి అమూల్య నిధి భద్రపర్చి ఉన్న రత్న భాండార్‌ను అధికారులు గురువారం మరోసారి తెరిచారు. 46 ఏళ్ల తర్వాత ఆదివారం తొలిసారి రత్నభాండాగారాన్ని తెరిచిన అధికారులు గురువారం మరోసారి తలుపులు తెరిచారు. రహస్య గదిని తెరిచే ముందు పర్యవేక్షక కమిటీ ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగన్నాథుడి దర్శనం చేసుకున్న తర్వాతే మరోసారి రత్నభాండాగారాన్ని తెరిచారు. రహస్య గదిలో ఉన్న పెట్టెలోని ఆభరణాలను ఆలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలో భద్రపరిచి...ఈ ప్రక్రియ మొత్తం పూర్తయిన తర్వాత ఆభరణాలను వేరేచోటుకి తరలించనున్నారు. జగన్నాథుడి దర్శనాన్ని భక్తులు రెండు అంచెల్లో చేసుకుంటారు. కొన్నిసార్లు నాట్యమండపం దగ్గరే భక్తులను ఆపేస్తారు. మరికొన్నిసార్లు జగన్మోహనం వరకూ పంపిస్తారు. ఆ పక్కనే రత్నభాండారం ఉంది. ఇక్కడ మూడు చాంబర్లుంటాయి.



## రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలు

అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు
సి.ఎస్ శాంతి కుమారి టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష

**హైదరాబాద్,జూలై18(అక్షరం న్యూస్):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వరావుపేట పెద్దవాగుకు పెద్ద ఎత్తున వరద రావడం వల్ల గేట్లు ఎత్తడంతో దిగువ భాగంలోని గ్రామాల రైతులు వరద నీటిలో చిక్కుకున్న సంఘటనకై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, ఎస్.పి, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో నేడు సాయంత్రం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి సహాయ పునరావాస చర్యలను సమీక్షించారు. డీజిపి జితేందర్, విపత్తుల నిర్వహణ శాఖ డీజీ , నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జ లు కూడా పాల్గొన్న ఈ టెలీకాన్ఫరెన్స్ లో సి.ఎస్ మాట్లాడుతూ, ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రాణనష్టం కలగవద్దని రాష్ట్ర ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. పెద్ద వాగు కు చెందిన మూడు గేట్లు ఎత్తడంతో సమీపంలోని నాలుగు గ్రామాలలోకి వరద నీరు ఒక్క సారిగా చేరడంతో వ్యవసాయ భూముల్లో నీటిలో చిక్కుకున్న 28 మందిని రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ బృందాలు వెంటనే రంగంలోకి దిగి రెండు హెలికాప్టర్ల సహాయంతో





## డీఎస్సీ వాయిదాపై హైకోర్టులో విచారణ

కేసేసిన పదిమందిలో ఒక్కరు కూడా హాల్‌టిక్కెట్లు ఇవ్వరా ప్రశ్నించిన హైకోర్టు... ఆగస్ట్ 28కి వాయిదా



## కుక్కల దాడి ఘటనపై హైకోర్టు ఆగ్రహం

చిన్నారులపై దాడులను నియంత్రించాలని ఆదేశం
షెల్టర్ హోమ్‌లకు తరలించే ఆలోచన చేయాలని సూచన
చిన్న పిల్లలను రక్షించే మార్గాలు అన్వేషించాలని ఆదేశం



## హరీష్ రావు .. ఎక్కడ నీ రాజీనామా !

రైతురుణమాఫీ సవాల్ ఏమయ్యింది,, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రశ్న



# రాష్ట్రంలో రుణమాఫీ పండగ

రుణమాఫీ అమలు చేస్తున్నామన్నారు. తొలివిడతగా రూ.1 లక్ష లోపు రైతు రుణాల మాఫీని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా 110 రైతు వేదికల్లోని రైతులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సచివాలయం నుంచి ఆయన మాట్లాడారు. మొత్తం 11.50 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.6,098 కోట్ల నగదు జమ చేసినట్లు తెలిపారు. ఆర్థికశాఖ ఇప్పటికే బ్యాంకులకు నగదు జమ చేసింది. గతంలో రుణమాఫీ అమలు చేస్తామని ఐదేళ్లు కాలయాపన చేశారు. గత ప్రభుత్వం రుణమాఫీ పథకం సరిగా అమలు చేయలేదు. రైతు డిక్లరేషన్‌లో భాగంగా రైతులకు రుణమాఫీ చేస్తున్నాం. ఇంతకుముందు చెప్పినట్లుగానే ఈ నెలాఖరు నాటికి రూ.లక్షన్నర వరకు ఉన్న రైతు రుణాలను మాఫీ చేస్తాం. పాస్‌బుక్ ఆధారంగానే రుణమాఫీ ఉంటుంది. కుటుంబాన్ని నిర్ధారించేందుకే రేషన్ కార్డు ప్రామాణికం. రుణాలు తీసుకున్న దాదాపు 6.36 లక్షల మందికి రేషన్ కార్డులు లేవు. అందుకే పాస్‌బుక్

ఆధారంగా రుణమాఫీ చేస్తున్నాం అని వివరించారు. గత ప్రభుత్వం రూ.7లక్షల కోట్లు అప్పులు చేసింది. దీనికి ప్రతి నెలా రూ.7వేల కోట్లు వడ్డీ చెల్లిస్తున్నాం. జీతాలు, పింఛన్ల కోసం రూ.5వేల కోట్లు కేటాయిస్తున్నాం. అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే వివిధ పథకాల కోసం రూ.29 వేల కోట్లు ఖర్చు చేశాం. ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. వ్యవసాయం దండగ కాదు.. పండుగ అని నిరూపించాం. మొత్తం మూడు విడతల్లో రూ.31 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. మూడు దశల్లో రుణాల మాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రెండో విడత రుణమాఫీకి రూ.8వేల కోట్లు అవసరమని అంచనా. రూ.లక్షన్నర నుంచి రూ.2లక్షల వరకు ఉన్న రైతు రుణాలను ఆగస్టు 15లోపు జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మూడో విడత రుణమాఫీకి రూ. 15వేల కోట్లు అవసరమని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. ఇది చారిత్రాత్మకరోజని, ఇది రైతులకు పండుగరోజని అన్నారు. ఇబ్బందులు ఎదురైనా, జనాలు అపహాస్యం చేసినా రైతుల రుణమాఫీ చేస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేస్తోందని.. బృహత్తర కార్యక్రమాన్ని కాంగ్రెస్ చేసి చూపించిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సలహాదారు కె. కేశవరావు ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. రైతు రుణమాఫీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుండడంతో గాంధీ భవన్ లో భారీగా సంబరాలు జరిగాయి. ప్రభుత్వం రూ.2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేస్తున్న సందర్భంగా బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకొని కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి, ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ, ఫిషర్మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి, డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి, అధికార ప్రతినిధులు సత్యం శ్రీరంగం, కమల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా రైతులు సంబరాలు జరుపుకున్నారు. సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటాల కు పాలాభిషేకం నిర్వహించారు.కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు తొలిదశలో రైతులకు లక్ష వరకు రుణమాఫీ చేస్తుండటంతో ఘనంగా సంబరాలు చేసుకుంటున్నారు. బ్యాంకుల్లో రుణమాఫీ నగదు జమ చేయడంతో మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు లబ్దిదారులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. రైతు కుటుంబాన్ని గుర్తించడానికి ఆహార భద్రతాకార్డు వివరాలు ప్రామాణికంగా రుణమాఫీ ఉంటుందని ప్రభుత్వం మార్గదర్శకాల్లో పేర్కొంది. ÷ూష్ట్రంలో ఉన్న షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, జిల్లా సహకారం కేంద్ర బ్యాంకుల నుంచి రైతులు తీసుకున్న పంట రుణాలకు ఈ పథకం వర్తించనుంది. పథకం అమలు కోసం ప్రతి బ్యాంకులో ఒక నోడల్ అధికారిని నియమించగా, ఆ అధికారి నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్‌కు సమన్వయకర్తగా వ్యహరించనున్నారు. డిసెంబరు 12, 2023 నాటికి రైతుకు ఉన్న రుణం, లేక రెండు లక్షల వరకు ఏది తక్కువైతే దాన్ని పొందేందుకు రైతులు అర్హులు. అలాగే రెండు లక్షల మించిన రుణం ఉన్న రైతులు ఆపైన ఉన్న రుణాన్ని మొదట చెల్లించాల్సి ఉంటుందనే నిబంధన ఉండగా, ఆ తరువాతనే రుణమాఫీ పొందే వెసులుబాటు కల్పించింది.

## తెరుచుకున్న పూరీ
# రత్నభాండాగారం

మొదటి చాంబర్లో...రెగ్యులర్‌గా స్వామివారికి వినియోగించే నగలుంటాయి. ఏడాదికి ఐదుసార్లు వీటిని స్వామివారికి అలకరిస్తుంటారు. భాండార్ అధిపతి దగ్గర ఈ తాళం ఉంటుంది. రెండో చాంబర్లో.. తలుపుకి మూడు తాళాలుంటాయి. ఓ తాళం గజపతి మహారాజుల దగ్గర, రెండో తాళం భాండార్ అధికారి దగ్గర, మూడో తాళం కలెక్టర్ ఆఫీసులో ఉంటుంది..ఈ మూడు తాళాలతో ఒకేసారి తెరవాలి. దీనికి ప్రభుత్వ అనుమతి కావాలి.. 1978లో ఆఖరిసారిగా తెరిచి లెక్కించారు.. 70 రోజుల పాటూ లెక్కించి ఆ జాబితాను సిద్ధం చేశారు. అప్పటి నుంచి మూడేళ్లకోసారి తెరవాలని అనుకున్నారు కానీ మళ్లీ తెరవలేదు. 2018లో కోర్టు, పురావస్తు శాఖ కూడా తెరవాలని చెప్పడంతో ఓ తాళం పోయిందన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ రత్న భాండార్ 46 సంవత్సరాల తర్వాత తెరిచారు. బయట గది పర్యవేక్షణ ముగించి ఆభరణాలను అక్కడి నుంచి తీసేసి ఖాళీ చేశారు. లోపల గది తెరిచేందుకు ప్రయత్నించి ప్రయత్నించి చివరకు విరగ్గొట్టి లోనికి ప్రవేశించినట్లు సీఏవో మరోసారి గుర్తు చేశారు. అయితే ఆరోజు సమయం సరిపోవకపోవడంతో ఆభరణాల తరలింపు పక్రియ చేపట్టకుండా ఆపేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన మార్గదర్శకాల ప్రకారం బయట, లోపల గదుల్లో ఉన్న ఆభరణాల తరలింపు పూర్తయ్యాక...మరమ్మతుల కోసం భారత పురావస్తు శాఖకి అప్పగిస్తారు. పురావస్తు శాఖ మరమ్మతులు పూర్తి చేసిన తర్వాత.. తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్‌లో ఉన్న ఆభరణాలను తిరిగి రత్నభాండాగారంలోకి చేర్చేస్తారు. జగన్నాథుడి సంపద గురించి ఆలయంలో...జయవిజయుల ద్వారం పక్కన గోడపై ఓ శాసనం ఉంటుంది. 1466లో ఎన్నో దండయాత్రల తర్వాత గజపతి రాజులు అంతులేని సంపద ఆలయానికి తీసుకొచ్చారని ఆ శాసనంలో ఉంది. ఆ తర్వాత ఎందరో మహారాజులు జగన్నాథుడికి భారీ సంపదను సమకూర్చారు. ఇంకా పూరీ ఆలయంలో అనంతమైన సంపద ఉందని చెబుతూ ఎన్నో శాసనాలున్నాయి. ప్రస్తుతానికి ఆభరణాలు వేరేచోటుకి తరలించి... రత్న భాండాగారం మరమ్మతులు పూర్తయిన తర్వాత తిరిగి ఆభరణాలను అక్కడే భద్రపరచనున్నారు...

## రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలు

రక్షించి సురక్షింత ప్రాంతాలకు తరలిచామని జిల్లా కలెక్టర్ తెలిపారు. మరో 20 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించే పక్రియ కొనసాగుతోందని తెలిపారు. ఇప్పటికీ ఎన్డీఆర్ఎఫ్, రాష్ట్ర రెస్క్యూ బృందాలు సహాయ పునరావాస కార్యక్రమాలలో నిమగ్నమై ఉన్నాయని అన్నారు. గుమ్మడివెల్లి, కోయగూడెం, కొత్తూరు, గాజులపల్లి గ్రామాల ప్రజలను పునరావాస శిబిరాల్లోకి తరలించే పక్రియ కొనసాగుతుందని కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలు అత్యంత ప్రధానమని, సహాయ పునరావాస కార్యక్రమాలకు సంబంధించి హైదరాబాద్ నుండి ఏవిధమైన సహాయ సహకారాలు కావాలన్న అందించేందుకు సిద్ధంగా ఉన్నామని సి.ఎస్ స్పష్టం చేశారు. పరిసర గ్రామాల్లోని చెరువులు, కుంటలు తెగకుండా ముందస్తు చర్యలను చేపట్టాలని జిల్లా యంత్రాంగానికి సి.ఎస్ సూచించారు. భారీ వర్షాలు, వరదల వల్ల సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించామని డీజీపీ జితెందర్ తెలిపారు. భారీ వర్షాల వల్ల ఒక్కసారిగా 40 వేల క్యూసెక్కుల వరద రావడంతో గేట్లు ఎత్తాల్సివచ్చిందని, ప్రస్తుతం వరద తగ్గిందని నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా వివరించారు. సిఇ తో పాటు ఇతర సీనియర్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుంటున్నారని అన్నారు.

## కుక్కల దాడి ఘటనపై
# హైకోర్టు ఆగ్రహం

**హైదరాబాద్,జూలై18(అక్షరం న్యూస్):**
చిన్నారులపై వీధి కుక్కల దాడిపై హైకోర్టు మరోసారి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. చిన్నారులపై కుక్కల దాడిని ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. వీధి కుక్కల బారి నుంచి పిల్లలను రక్షించేందుకు పరిష్కార మార్గాలను అన్వేషించాలని కోర్టు ఆదేశించింది. వచ్చే వాయిదాకు పరిష్కార మార్గాలతో రావాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.జీహెచ్ఎంసీ పరిధిలో 3లక్షల 80 వేల వీధికుక్కలు ఉన్నట్లు ప్రభుత్వం పేర్కొంది. వాటిని సంరక్షణ కేంద్రాలకు తరలించడం సాధ్యం కాదని తెలిపింది. రహదారులపై వ్యర్థాల వల్లే కుక్కల స్వైరవిహారం ఎక్కువైందని కోర్టు పేర్కొంది. వ్యర్థాలను నిర్మూలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను వచ్చే వారానికి కోర్టు వాయిదా వేసింది. కుక్కల దాడిలో చిన్నారి మృతి చెందిన ఘటనపై గురువారం హైకోర్టులో విచారణ జరిగింది. జవహర్‌నగర్‌లో కుక్కల దాడిలో సంవత్సరం న్నర బాలుడు మృతిచెందిన విషయం తెలిసిందే. దీనిపై ఈరోజు హైకోర్టులో విచారణకు రాగా... వీధి కుక్కల దాడి ఘటనలను నివారించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని ప్రభుత్వాన్ని ధర్మాసనం ప్రశ్నించింది. జీహెచ్ఎంసీ వ్యాప్తంగా 3.79 లక్షల వీధి కుక్కలు ఉన్నాయని అడ్వకేట్ జనరల్ తెలిపారు. కుక్కల దాడి ఘటనలు నివారించేందుకు స్టేట్ లెవెల్ కమిటీలు ఏర్పాటు చేశామని ప్రభుత్వం వెల్లడించారు. హైదరాబాదులో ఆరు కేంద్రాల వద్ద కుక్కలకు స్టెరిలైజేషన్ చేస్తున్నామని హైకోర్టుకు ప్రభుత్వం తెలియ జేసింది. ఒక్కో కేంద్రం వద్ద సుమారు రోజుకు 200 కుక్కలకు స్టెరిలైజేషన్ ఉంటుందన్నారు. అయితే స్టెరిలైజేషన్ ద్వారా దాడి ఘటనలను ఎలా ఆపుతారని హైకోర్టు మరో ప్రశ్న వేసింది. షెల్టర్ హోమ్స్‌కు తరలిస్తే సమస్య పరిష్కారం అవుతుందని ఎనిమల్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. నాగపూర్‌లో దాదాపు 90 వేల కుక్కలను షెల్టర్ హోమ్‌లో పెట్టినట్టు హైకోర్టుకు అనిమల్ వెల్ఫేర్ తరపున న్యాయవాది చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీలతో అనిమల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు భేటీ అయ్యి పరిష్కారం చూపాలని ధర్మాసనం తెలిపింది. అలాగే తదుపరి విచారణను రెండు వారాలకు హైకోర్టు వాయిదా వేసింది. మరోవైపు కుక్కల దాడిలో బాలుడి మృతిపై సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను కలిచివేసిందని అన్నారు. భవిష్యత్‌లో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. పలుమార్లు ఇలాంటి సంఘటనలు జరుగుతున్నందున వీధి కుక్కల బెడదను అరికట్టడానికి అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను అప్రమత్తం చేశారు. వీధి కుక్కల బెడద ఉన్న ప్రాంతాల ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించడానికి కాల్ సెంటర్ లేదా టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేసి తక్షణ చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని అర్బన్ హెల్త్ సెంటర్లు, రాష్ట్రంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రుల్లో కుక్కలు దాడులు చేస్తే తక్షణం అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని వైద్యా రోగ్య శాఖను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## హరీష్ రావు .. ఎక్కడ నీ రాజీనామా !

జగిత్యాల,జూలై18: హరీష్‌రావు ..నీ రాజీనామా పత్రం ఎక్కడ? అంటూ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రశ్నించారు. రైతు రుణమాఫీ పై కేటీఆర్, హరీష్ రావు చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. ప్రతిపక్ష నాయకులుగా ప్రభుత్వం చేసిన మంచి పనిని హర్షం వ్యక్తం చేయాలని తెలిపారు. భారతదేశ చరిత్రలో రైతు రుణమాఫీ సువర్ణ అక్షరాలతో లిఖింప దగ్గ కార్యక్రమం అన్నారు. రైతుబంధుకు, రైతు రుణమాఫీకి సంబంధం లేదన్నారు. రైతుబంధు యధావిధిగా అమలవుతుందన్నారు. రైతు రుణమాఫీని జీర్ణించుకోలేక కేటీఆర్, హరీష్ రావు, బీజేపీ నాయకులు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. రుణమాఫీకి రేషన్ కార్డుకు సంబంధం లేదన్నారు. పట్టాదారు పాస్ బుక్ కల్గిన ప్రతి రైతుకు ఋణ మాఫీ చేసి తీరుతామన్నారు. రైతు, రైతు కూలీ శ్రేయస్సే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని క్లారిటీ ఇచ్చారు. ఆగస్టు 15లోగా రుణమాఫీ చేస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని రాష్ట్ర మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు.. సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరిన విషయం తెలిసిందే.. సీఎం రేవంత్‌రెడ్డి సవాల్‌ను స్వీకరించిన హరీశ్‌రావు.. 'సీఎం సవాల్‌ను స్వీకరిస్తున్నాను అన్నారు. ప్రతిపక్షంగా అధికార పక్షం ఇచ్చిన హామీలను నెరవేర్చడం మా బాధ్యత అని అన్నారు. అసెంబ్లీ ఎదురుగా ఉన్న అమరవీరుల స్థూపం దగ్గరకు వస్తాను.. ఆగస్టు 15లోపు మీరు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తానని ప్రమాణం చేశారు. ఆగస్టు 15లోపు పూర్తిగా రుణమాఫీ చేయాలి.. రుణమాఫీ చేస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా? అని.. చేయకపోతే సీఎం పదవికి రాజీనామా చేస్తావా? అని హరీశ్ రావు ప్రశ్నించారు. మరి జీవన్ రెడ్డి ప్రశ్నలకు హరీష్ రావును అందరూ ట్రోల్ కి గురిచేస్తున్నారు. రాజీనామా ప్రతంతో సిద్దంగా ఉండాలని సూచిస్తున్నారు. పేజీలు పేజీలు రాజీనామా ప్రతాలతో వస్తే సరిపోదన్నారు. రెండు లైన్లతో రాజీనామా ప్రతం ఉంటే చాలని హరీష్ రావును కాంగ్రెస్ పార్టీ నాయకులు సూచిస్తున్నారు. మరిదీనిపై సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఎలా స్పందిస్తారు. ఆయన చెప్పినట్లుగానే రాజీనామా చేస్తారా? అనే దానిపై ఉత్కంఠ నెలకుంది.

## అశ్వరావుపేట పెద్దవాగు ఘటనను నిరంతరం పర్యవేక్షిస్తున్న చేస్తున్న..మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి..

**ఖమ్మం/ తల్లాడ జూలై 18 (అక్షరంన్యూస్)**



భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట పెద్దవాగు ఘటన పట్ల స్పందించిన రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి... గురువారం ఆయన హైదరాబాద్ నుంచి భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్, ఎస్పీలకు స్వయంగా ఫోన్ చేసి అక్కడి పరిస్థితిపై పూర్తి వివరాలు తెలుసుకున్నారు.పెద్దవాగు సంఘటన తన దృష్టికి వచ్చిన వెంటనే ఆ ప్రాంతం ఆంధ్రప్రదేశ్ కు దగ్గరలో ఉండడంతో ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ తో మంత్రి స్వయంగా మాట్లాడారు.మంత్రి విజ్ఞప్తి మేరకు, ఆ వాగులో చిక్కుకున్న 30 మంది కూలీలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేకంగా రెండు హెలికాప్టర్లను ఏర్పాటు చేసి వారిని రక్షించింది.సహాయక చర్యలలో పాల్గొని ప్రజల ప్రాణాలను కాపాడినందుకు గాను, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి మంత్రిగారు కృతజ్ఞతలు తెలిపారు.మిగిలిన మరో అయిదుగురిని బయటికి తీసుకురావడానికి అవసరమైన చర్యలు తీస్కోవాలని కూడా అధికారులకు సూచించారు.పరిస్థితి అదుపులోకి వచ్చేవరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అధికారులు సమన్వయంతో పని చేయాలని భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ ను ఆదేశించారు.ఎలాంటి ప్రాణనష్టం, ఆస్తినష్టం జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారుమొత్తం పరిస్థితిని మంత్రి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలోని పెద్దవాగు గేట్లు ఎత్తడంతో దిగువ భాగం, లోతట్టు ప్రాంతాల్లో భారీగా వరద నీరు చేరిందని, ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా తక్షణమే రక్షణ చర్యలు చేపట్టామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నీటిపారుదల శాఖ, ఇతర అధికారులు, యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి ఎక్కడా ఇబ్బంది తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. నారాయణపురం, ప్రమాదం తలెత్తే లోతట్టు ప్రాంతాల్లోని వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు.

## రైతురుణ మాఫీతో రైతుల్లో ఆనందం
### పండగ చేఉకుంటున్నారన్న మంత్రి కోమటిరెడ్డి

నల్లగొండ,జూలై18: ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేసిన సీఎం రేవంత్ రెడ్డికి.. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. నల్లగొండ నియోజకవర్గంలో 8వేల 358 ఖాతాల ద్వారా 7 వేల 890 కుటుంబాలకు రుణమాఫీ జరిగిందన్నారు. తెలంగాణ వ్యాప్తంగా రైతులు పండుగ చేసుకుంటున్నా రని అన్నారు. రైతు రుణమాఫీకి కాంగ్రెస్ ప్రభుత్వం 46.16 కోట్ల రూపాయలు కేటాయించిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా లక్ష రూపాయల లోపు రుణాలు కలిగిన దాదాపు 11 కోట్ల కుటుంబాలకి 11.50 లక్షల ఖాతాల ద్వారా రూ. 6వేల 098 కోట్ల రూపాయల రుణాలు మాఫీ జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ ప్రకటించడంతో రైతుల హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులు భారీ బైక్ ర్యాలీచేశారు. పెర్కిట్ నుండి మామిడిపల్లి చౌరస్తా మీదుగా ఆర్మూర్ పట్టణం లోని రైతు వేదికకు ర్యాలీగా రైతులు తరలివచ్చారు. మోర్తాడ్ లో ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి, రైతులు,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రుణమాఫీ జరిగింది...రాజీనామా చేయి
### హరీష్ రావుకు ఆది శ్రీనివాస్ సవాల్

రాజన్న సిరిసిల్ల,జూలై18: రుణమాఫీ జరిగింది..రాజీనామాకు సిద్దంగా ఉండాలని సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావుకు విప్ ఆది శ్రీనివాస్ సవాల్ విసిరారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిజామాబాద్ లో రైతులకి రుణమాఫీ సంబరాల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పాల్గొన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ట్రాక్టర్ నడుపుతూ రైతు వేదికవద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరీష్ రావుకు సవాల్ విసిరారు. మీరు మానసికంగా సిద్దంగా ఉండాలంటూ ... స్పీకర్ ఫార్మెట్ లో రాజీనామా లెటర్ తయారు సుకోవాలన్నారు. రుణమాఫీ గురించి బీఆరఎస్ నేతలు ఎన్నో అవాకులు, చవాకులు పేల్చారని.. కాని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినమాటకు కట్టుబడి.. రైతులకు రుణమాఫీ చేసిందన్నారు. గత ప్రభుత్వం రైతు బంధును గుట్టలకు, చెట్లకు, వాగులకు, వంకలకు.. ఇంకా అనర్హులకు కూడా రైతుబంధును కట్టబెట్టిందన్నారు. నేడు రైతుబంధును రైతు భరోసాగా మార్చి నిజమైన రైతులకు రైతు భరోసా అందజేస్తున్నామన్నారు. ఓవైపు బీఆర్ఎస్ మరో బీజేపీ సన్నాయి నొక్కులు నొక్కుతూ... నిబద్ధతతో రైతులకు రుణమాఫీ చేస్తే అక్కడక్కడ హరీష్ రావు, కేటీఆర్ , కిషన్ రెడ్డి, బండి సంజయ్ రాష్ట్ర ప్రభుత్వంపై లేని పని విమర్శలు చేస్తున్నారన్నారు.

## డీఎస్సీ వాయిదాపై హైకోర్టులో విచారణ

**హైదరాబాద్,జూలై18(అక్షరం న్యూస్):**
డీఎస్సీ వాయిదా వేయాలంటూ హైకోర్టులో కేసు వేసిన పదిమందిలో ఒక్కరు కూడా డిఎస్సీ విద్యార్థులు కాదని తేలింది. వారు హైకోర్టుకు హాల్ టిక్కెట్లు అందించకపోవడంపై హైకోర్టు విస్మయం వ్యక్తం చేసింది. డిఎస్సీ వాయిదాపై హైకోర్టు విచారణ జరిగింది. పదిమంది నిరుద్యోగులు పిటిషన్ దాఖలు చేశారు.నిరుద్యోగుల తరఫున సీనియర్ అడ్వకేట్ రవిచందర్ వాదించారు. నోటిఫికేషన్‌కు.. పరీక్షకు మధ్య 4 నెలల సమయం మాత్రమే ఇచ్చారన్నారు. ఈ నాలుగు నెలల వ్యవధిలో పరీక్షను వాయిదా వేయాలని నిరుద్యోగులు అనేక ఆందోళనలు చేశారని రవిచందర్ తెలిపారు. గ్రూప్ 1 పరీక్షను కూడా ఇదే రీతిలో నిర్వహించి అభ్యర్థులను గందరగోళానికి గురి చేశారన్నారు. నిరుద్యోగులు ఈ నాలుగు నెలల వ్యవధిలో అనేక పరీక్షలు రాశారన్నారు. ఫిబ్రవరిలో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారని.. జూన్ 3న టెట్ పరీక్షలు నిర్వహించారన్నారు. ప్రభుత్వం తరఫున అడిషనల్ అడ్వకేర్ జనరల్ రజనీకాంత్ రెడ్డి వాదనలు వినిపించారు. పదిమంది కోసం 2.45 లక్షల మంది నిరుద్యోగులను బలి చేయలేమని పేర్కొన్నారు. టెట్ పరీక్షకు డీఎస్సీకి దాదాపు నాలుగు నెలల సమయం ఉందన్నారు. పరీక్షల కోసం లక్షల మంది నిరుద్యోగులు ప్రిపేర్ అయ్యారన్నారు. పిటిషన్ వేసిన పదిమంది డిఎస్సీ ఎగ్జామ్కు అప్లై చేశారా? అనిహై కోర్ట్ ప్రశ్నించింది. గ్రూప్ 1 తో పాటు డిఏవో పాటు డీఎస్సీ కి అప్లై చేశారని పిటిషనర్ల తరుపు న్యాయవాది వెల్లడించారు. డీఎస్సీ హాల్ టికెట్లు సబ్మిట్ చేయకపోవడంపై హైకోర్టు అభ్యంతరం తెలిపింది. పదిమంది పిటిషన్ వేసి ఒకరు కూడా డీఎస్సీ హాల్ టికెట్ ను ఎందుకు సబ్మిట్ చేయలేదని ప్రశ్నించింది. తదుపరి విచారణ ఆగస్టు 28కి హైకోర్టు వాయిదా వేసింది. అయితే డీఎస్సీ పరీక్షలు నేటి నుంచి ప్రారంభం అయ్యాయి. ఆగస్ట్ 5కి ముగియనున్నాయి.

## రూ.లక్ష రుణమాఫీలో అందోల్ దే అగ్రభాగం

రెండు, మూడు స్థానాల్లో హుస్నాబాద్, కల్వకుర్తి

హైదరాబాద్,జూలై18(ఆర్ఎన్ఎ): రూ.లక్ష రుణమాఫీలో రాష్ట్రంలో మొదటి స్థానంలో అందోల్ నియోజకవర్గం నిలిచింది. ఆ తర్వాత స్థానాల్లో హుస్నాబాద్, కల్వకుర్తి రెండు, మూడు స్థానాలు దక్కించుకున్నాయి. రూ.రెండు లక్షల రుణమాఫీలో భాగంగా మొదటి విడతలో రూ.లక్ష వరకు రుణాలను రాష్ట్ర ప్రభుత్వం గురువారం మాఫీ చేసింది. రాష్ట్రంలోని 110 నియోజకవర్గాల పరిధిలోని (9 నగర నియోజకవర్గాల్లో రైతు రుణాలు లేవు) 10,84,050 రైతు కుటుంబాలకు చెందిన 11,50,193 మంది రైతుల రుణ ఖాతాల్లో రూ.6,098.93 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం జమ చేసింది. దీంతో ఆ కుటుంబాలన్నీ రుణవిముక్తం అయ్యాయి. రుణమాఫీ జరిగిన 110 నియోజకవర్గాల్లో అత్యధికంగా అందోల్ నియోజకవర్గంలో 19,186 రైతు కుటుంబాలకు చెందిన 20,216 మంది రైతులకు చెందిన రూ.107.83 కోట్ల రుణాలు మాఫీ అయ్యాయి. తర్వాత హుస్నాబాద్ నియోజకవర్గంలో 18,101 రైతు కుటుంబాలకు చెందిన 18,907 మంది రైతులకు చెందిన రూ.106.74 కోట్లు, కల్వకుర్తి నియోజకవర్గంలో 17,270 రైతు కుటుంబాలకు చెందిన 18,196 మంది రైతులకు చెందిన రూ.103.02 కోట్ల రుణాలు మాఫీ అయ్యాయి.

## నిరుద్యోగ సమస్యలపై సిఎంతో చర్చిస్తాం: బల్మూరి

**హైదరాబాద్,జూలై18(అక్షరం న్యూస్):**
నిరుద్యోగుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తామని, సానుకూలమైన ప్రకటన వచ్చేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తెలిపారు. నగరంలోని బేగంపేట్ టూరిజం ఎ÷-లాజాలో నిరుద్యోగులతో ఎంపీ చామల కిరణ్‌తో కలిసి బల్మూరి సమావేశమై నిరుద్యోగుల డిమాండ్లపై చర్చించారు. ఈ సందర్భంగా బల్మూరి మాట్లాడుతూ.. డీఎస్సీ, గ్రూప్-2 పరీక్షల మధ్య తక్కువ వ్యవధి ఉందన్నారు. అయితే, అవి ఉద్దేశపూర్వకంగా ఇచ్చిన తేదీలు కావని చెప్పారు. గ్రూప్-2 పరీక్షలపై సానుకూలమైన ప్రకటన వచ్చేలా చూస్తామని, త్వరలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని తెలిపారు.

## 23 నుంచి శాసనసభ సమావేశాలు

**హైదరాబాద్,జూలై18(అక్షరం న్యూస్):**
శాసనసభ,మండలి సమావేశాలకు నోటిఫికేషన్ జారీ అయింది. ఈ నెల 23 నుంచి శాసనసభ, 24 నుంచి శాసనమండలి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. శాసనసభ సమావేశాల నేపథ్యంలో జులై 25 లేదా 26వ తేదీల్లో కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది పది రోజుల పాటు అసెంబ్లీ నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ పది రోజుల్లో రైతు భరోసా, కొత్త ఆర్ఓఆర్ చట్టం, తెలంగాణ లోగో మార్పు, తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుతో పాటు పలు బిల్లులపై అసెంబ్లీలో చర్చించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో గత కొద్ది రోజుల నుంచి డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ఆయా శాఖల అధికారులతో వరుసగా చర్చలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఏయే శాఖలకు కేటాయింపులు ఎలా జరపాలనే అంశంపై అధికారులు సుదీర్ఘ కసరత్తు చేస్తున్నారు. దీనికితోడు కేంద్ర బడ్జెట్ తరవతనే బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. కేంద్రం కేటాయింపులను సరిచూసి బడ్జెట్ పెట్టే యోచనలో ఉన్నారు.

# కుండలి లో జన్మ రీత్యా,గోచార రీత్యా నవగ్రహాలు శుభస్థానంలో ఉంటేనే సత్ఫలితాలు.

-85 మంది దంపతులతో నవగ్రహ సహిత నక్షత్ర హోమాలు.
-కనులపండుగగా శ్రీ కాళచక్ర లక్ష దీపారాధన దీపోత్సవం.
-శ్రీ కాళచక్ర యాగశాలను వేలాది భక్తుల సందర్శన.
-21 మంది దంపతులతో పుత్ర కామేష్టి యాగం.






నాగర్ కర్నూల్ జూలై 18(అక్షరం న్యూస్)

మానవ జీవిత కాలంలో ప్రతి మానవుడు మంచిగా ఉండాలంటే నవగ్రహాలు అన్ని కుండలిలో జన్మ రిత్యా,గోచార రీత్యా శుభస్థానాల్లో ఉంటేనే మానవ జీవితం సాఫీగా నడుస్తుందని, నవగ్రహాలు ఒకవేళ లేనట్టు అయితే వాటి ప్రభావాలు మనిషిని కొద్దిగా అనేక బాధలు రకరకాలుగా ఇబ్బంది పెట్టవచ్చునని, అటువంటి ఇబ్బందులను తోలగడానికి నవగ్రహ హవనాలు ఆచరణ చేయడం 85 మంది దంపతులతో నవగ్రహ నక్షత్ర హెూమాలు చేయడం జరిగిందని శ్రీ కృష్ణ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కృష్ణా జ్యోతి స్వరూపా నంద స్వామీజీ అన్నారు.నవగ్రహాలలో రవి ఆత్మకారకుడు,పూర్వ జన్మలో చేసిన పాపాలన్ని తొలగడానికి సూర్య గ్రహముల హవానలు, మనసు బాగుండాలని చంద్రగ్రహవనాన్ని,రోగాల బారి నుండి కాపాడుటకు కుజ గ్రాహ హవనాన్ని,బుద్ధి చురుగ్గా ఉండడానికి సంతానం నుండి ఎటువంటి సమస్యలు రాకుండా ఉండడానికి గురు గ్రహావనాన్ని, దంపతుల యొక్క అన్యోన్యత కోసం శుక్ర గ్రహ హవనన్ని, శని గ్రహ దోషాలు పోవడానికి శని గ్రహ హవనాన్ని, నేత్ర రోగాలు వారి నుండి రక్షించడానికి జ్ఞాన ప్రాప్తికి కేతూ గ్రహహావణాన్ని వేద మూర్తులైన వేద బ్రాహ్మణులచే శాస్త్రోక్తంగా వేదమంత్రోచ్ఛరణాల మధ్య నక్షత్ర నవగ్రహ హెూమాన్ని నిర్వహించారు.గోచార రీత్యా ఉన్న నవగ్రహ దోషాలను తరచుగా ప్రత్యేక పూజలతో పరిహారం చేసుకోవాలని ఆయన అన్నారు.

వేద బ్రాహ్మణులచే పాల్గొన్న భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు అందజేశారు. శ్రీ కృష్ణ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ కృష్ణ జ్యో హెూమం లోని హెూమ యొక్క అంతరార్థాన్ని ఎంతో చక్కగా వివరించి,హెూమం ఎలా చేసుకుంటే సంపూర్ణ ఫలితం ఉంటుంది గ్రహాల నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఓంనగర్ కాలనీలో ఈనెల 7నుండి 21 వరకు ప్రత్యేకంగా నిర్వహిస్తున్న శ్రీకృష్ణ కాలచక్రం అయుత చండీ,అతి రుద్రం,శ్రీ సీతారామ సామ్రాజ్య పట్టాభిషేకం 83వ విశ్వశాంతి మహాయాగ మహెూత్సవంలో భాగంగా నిరంతరం జరుగుతున్నటువంటి యాగశాల కార్యక్రమాలను బ్రాహ్మణులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.గురువారం ఉదయం గోపూజ,యాగశాల ప్రదక్షిణ మొదలు అత్యంత వైభవంగా వేద హెూమాలు, చండీహెూమాలు,రుద్రహెూమాలు, రామాయణం భాగవత సుందరకాండ చతుర్వేద హెూమాలు సామవేద యజుర్వేద,ఆధర్వణ,వేద ఋుగ్వేద,ఋుత్వికులు వేద మూర్తులైన బ్రాహ్మణులతో వేద మంత్రోచరణాల మధ్య వైభవంగా నిర్వహించారని శ్రీశ్రీశ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ అన్నారు. మహిళలచే శ్రీకాళచక్ర లక్ష దీపోత్సవ సామూహిక దీపారాధన కనుల పండుగగా శాస్త్రవేత్తంగా వేదమంత్ర చర్ల మధ్య మహిళా భక్తులు పాల్గొని కళాకారులచే నృత్య ప్రదర్శనలు భక్తులను అలరించాయి.

అదేవిధంగా నిత్యము జరిగేటటువంటి సామూహిక హెూమాలలో భాగంగా సంతాన ప్రాప్తికి పుత్ర కామేష్టి హెూమాలు 21 మంది దంపతులతో నిర్వహించారు. శ్రీ ఉమామహేశ్వర పార్తివ మృతిక పదివేల లింగాలకు పంచామృతాలతో అభిషేకం గావించి, బిల్వపత్రాలతో బిల్వార్చన చేశారు. మహిమాన్వితమైనటువంటి శ్రీచక్రాన్ని పంచామృత అభిషేకం,అర్చన చేసి, భక్తులయొక్క కలహాబాధలు పోయిధన,కనక,వస్తూ వాహనాలతో పుష్టిగా ఉండాలని,వారియొక్క కోరికలు ధర్మాంగా ఉండాలి అని సంకల్పం చేసి అమ్మవారికి విశేషమైనటువంటి లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.పూజ అనంతరం బ్రాహ్మణులు భక్తులందరికీ వేద ఆశీర్వచనాలు,ప్రసాదాలు అందజేశారు.ఈప్రాంత భక్తులు హెూమయాగల నిర్వహణకు ద్రవ్య,వస్తూ,ధన,సేవ రూపేనా సహకరించాలన్నారు.అతి రుద్ర,చండి, అన్నప్రసాదనికి,ఇతర హెూమాలకు సహకరించిన దాతలకు,సేవాకర్తలకు యువత,పురుష,మహిళ భక్తులందరికీ స్వామివారి ఆశీర్వాద అనుగ్రహ భాషణం చేశారు.అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ఈరోజు 9 వేల మంది పైగా అన్న ప్రసాదం స్వీకరించారు.ఈనెల 19 న శుక్రవారం నాడు ఉదయం అష్టలక్ష్మి సహిత చండీ హెూమాలు,పుత్ర కామేష్టి హెూమాలు,సాయంత్రం 6 గంటలకు చండీ అమ్మవారికి 1లక్ష గాజుల అర్చన, మహిళలచే సామూహిక కోటి కుంకుమార్చన వేదమంత్రోత్సరణల మధ్య నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలలో భక్తులు భక్తిశ్రద్ధలతో అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపా కటాక్షాలు పొందాలని ఆయన అన్నారు.

# పోలీస్ స్టేషన్ వచ్చే వారిపై సత్ప్రవర్తన తో మెలగాలి

-రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్




**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపెల్లి జిల్లా జూలై 18 అక్షరం న్యూస్ :**

మండలం లోని పోలీస్ స్టేషన్ ను సందర్శించిన రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్,ఐపిఎస్ ఐజి ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు,రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, నిర్వహిస్తున్న పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయని అలాగే మండల పరిధి బౌగోలిక పరిస్థితులు, ముఖ్య మైన ప్రదేశాలు, ఈ ప్రాంతం లోని మావోయిస్టుల, వారి కుటుంబ వివరాలు, పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే, వాటిని ఏవిదంగా నియంత్రణ చేయాలి అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవరిస్తూ కేసుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని జాప్యం చేయకుండా పరిష్కరించాలన్నారు. బాధితులకు పోలీస్ అండగా ఉంటూ సత్వర న్యాయం చేస్తారనే నమ్మకం భరోసా కలిగించే విధంగా ప్రవర్తించాలన్నారు. పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ తమ తమ విధులు క్రమశిక్షణతో నిర్వహించాలని తెలిపారు. లా అండ్ ఆర్డర్ సమస్యల పై, పెండింగ్ లో ఉన్న కేసుల వివరాలు తెలుసుకొని త్వరితగతికన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. పోలీస్ స్టేషన్ పరిధిలో విసబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, బీట్లు, పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహిస్తూ నేరాలను నియంత్రణ చెయ్యాలని ఆదేశాలు జారి చేశారు.ఈ కార్యక్రమం లో పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి , కాల్వ శ్రీరాంపూర్ ఎస్ఐ ఓంకార్ యాదవ్ లు ఉన్నారు.

## రాయల చంద్రశేఖర్ కు ఎంపీ రఘురాం రెడ్డి నివాళి..



**ఖమ్మం/తల్లాడ జూలై 18 (అక్షరంన్యూస్)**

ఖమ్మం: సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నేత, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాయల చంద్రశేఖర్ గురువారం హఠాన్మరణం చెందగా..ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి నివాళులర్పించారు. రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరితో కలిసి నగరంలోని ఆ పార్టీ కార్యాలయానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి..ఆయన సేవలను స్మరించుకున్నారు. రైతుల పక్షాన, పీడిత ప్రజల పక్షాన పోరాటాలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మానుకొండ రాధాకిశోర్, కొప్పుల చంద్రశేఖర్ రావు, దీపక్ చౌదరి, ఎండీ. ముస్తఫా, మిక్కిలినేని నరేందర్, కిషన్ రావు, పుసునూరి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు దూరంగా పల్లె దవాఖాన వైద్యం




**హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 18(అక్షరం న్యూస్):**

గ్రామీణ ప్రాంత ప్రజలకు సత్వర వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పల్లె దవాఖానాలకు శ్రీకారం చుట్టింది. పల్లెల్లో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలనేది వీటి లక్ష్యం కాగా ప్రస్తుతం లక్ష్యం చేరేలా కనిపించడం లేదు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మాణిక్యపూర్ గ్రామంలో నిర్మించిన పల్లె దవాఖాన వైద్య సిబ్బంది లేకపోవడంతో వెలవెలబోతుంది.వంగర ఉన్నతశ్రేణి ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో ఏర్పాటుచేసిన ఈ పల్లె దవాఖాన లో వైద్య సిబ్బంది లేకపోవడంతో వైద్య సేవలు అందడం లేదు. దీంతో లక్షలు పెట్టి కట్టిన పల్లె దావఖానాను కేవలం ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలతోనే నడిపిస్తున్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ఎక్కువగా వచ్చే ప్రమాదం ఉండడంతో జిల్లా వైద్యాధికారులు పల్లె దవాఖానాలో వైద్యున్ని నియమించి, సత్వర వైద్య సేవలు అందేలా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# మీ 'రుణం' తీర్చుకుంటున్నాం..

-ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి చూపుతున్నాం..
-ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
- రైతు రుణమాఫీ సంబరాల్లో
-ట్రాక్టర్ నడిపి జోష్ నింపిన ఆర్ఆర్ఆర్, తుంబూరు



**ఖమ్మం/ తల్లాడ జూలై 18 (అక్షరంన్యూస్)**

కూసుమంచి: కాంగ్రెస్ అంటేనే రైతు సంక్షేమ ప్రభుత్వమని... వారి బాగు కోరుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా రుణమాఫీ అమలు చేసి.. వారి రుణం తీర్చుకుంటున్నామని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.లక్ష పంట రుణాలను మాఫీ చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని గురువారం నాయకన్ గూడెం, కూసుమంచిలో నిర్వహించిన రైతు సంబరాల్లో ఎంపీ పాల్గొన్నారు. నాయకన్ గూడెం టోల్ ప్లాజా నుంచి కూసుమంచిలోని రైతు వేదిక వరకు రైతులు ట్రాక్టర్ల ర్యాలీని నిర్వహించగా ఎంపీ రఘురాం రెడ్డి, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ తుంబూరు దయాకర్ రెడ్డి స్వయంగా ట్రాక్టర్లు నడిపి కర్షకుల్లో ఉత్తేజం నింపారు.

సీఎం, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీని వానరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకు రైతులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడు నెలలోనే ఇచ్చిన గ్యారంటీలను అనులు చేసిందన్నారు. రైతులకు ఏక కాలంలో రూ.2లక్షల వరకు రుణాలను మాఫీ చేస్తూ.. మాట నిలబెట్టుకుందన్నారు. గత ప్రభుత్వం రైతులను పట్టించుకోలేదని, వారికి రుణమాఫీ చేయకుండా తాత్సారం చేసిందని విమర్శించారు. రైతులకు వ్యవసాయాన్ని పండుగలా చేసేలా ఈ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధిలో సాగుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేయాలని ఎంపీ కోరారు.




ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ బాణోత్ శ్రీనివాస్ నాయక్, మాజీ ఎంపీపీలు జూకూరి గోపాలరావు, ఎడవెల్లి ముత్తయ్య, రామసహాయం వెంకటరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మట్టి గురవయ్య, నాయకులు కొప్పుల చంద్రశేఖర్ రావు, బాజ్జూరి వెంకటరెడ్డి, భీష్మాచారి, రామిరెడ్డి, వ్యవసాయశాఖ ఏడీఏ విజయచంద్ర, ఏఓ వాణి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పెద్దవాగు వరద ఉధృతి పై ప్రజలను అప్రమత్తం చేయండి..

అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం..
భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్, ఎస్పీలకు ఫోన్..
ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా చూడాలని ఆదేశం..
ఏపీ ప్రభుత్వంతో కూడా మాట్లాడతానని అభయం.




**ఖమ్మం/ తల్లాడ జూలై 18 (అక్షరంన్యూస్)**

హైదరాబాద్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలోని పెద్దవాగు గేట్లు ఎత్తడంతో దిగువ భాగం, లోతట్టు ప్రాంతాల్లో భారీగా వరద నీరు చేరిందని, ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా తక్షణమే రక్షణ చర్యలు చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. . గురువారం ఆయన హైదరాబాద్ నుంచి భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్, ఎస్పీలకు స్వయంగా ఫోన్ చేసి అక్కడి పరిస్థితిపై పూర్తి వివరాలు తెలుసుకున్నారు. నీటిపారుదల శాఖ, ఇతర అధికారులు, యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి ఎక్కడా ఇబ్బంది తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. నారాయణపురం, ప్రమాదం తలెత్తే లోతట్టు ప్రాంతాల్లోని వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. ఆంధ్రా పరిధి కూడా ఉండడంతో అక్కడి ప్రభుత్వంతో కూడా మాట్లాడతానని, పెద్దవాగు వరద ఉధృతితో ఎక్కడా ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

# ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం..

-ఆరు గ్యారంటీలను కూడా తప్పకుండా అమలు చేస్తాం..
-తల్లాడలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి



**ఖమ్మం/తల్లాడ జూలై 18 (అక్షరంన్యూస్)**

ఎన్నికల్లో రాష్ట్ర రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటను నిలబెట్టుకున్నారని సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పేర్కొన్నారు. గురువారం తల్లాడ మేజర్ పంచాయతీ గ్రామ రైతు వేదిక ఇచ్చిన మాట ప్రకారం లక్ష రూపాయలు రుణమాఫీ నిధులను లబ్ధిదారుల రైతుల ఖాతాలో వేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్య మంత్రి మల్లు బట్టి విక్రమార్కకి, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి , తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ తల్లాడ గ్రామ రైతు వేదికలో రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. అనంతరం తల్లాడ గ్రామ,
తల్లాడ మండలం రైతులు, రుణమాఫీ లబ్ధిదారులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ నాయకులతో కలిసి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, రుణమాఫీ రైతన్న



సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సత్తుపల్లి ఏ డి ఏ నరసింహారావు, తాసిల్దార్ రవికుమార్,
ఎంపీడీవో చంద్రమౌళి, మండల వ్యవసాయ అధికారి తాజుద్దీన్, ఎస్సై కొండలరావు,
మండల విద్యుత్ ఏఈ ఏ. రాజేష్, ఆర్ ఐ భాస్కర్,
ఈవో మహేష్, ఏఈఓ గురుమూర్తి,కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్గుల రఘుపతి రెడ్డి, రాయల రాము, రాయల భూషయ్య, దుండేటి వీరారెడ్డి, మారెళ్ళ మల్లికార్జునరావు, తాళ్ల జోసెఫ్,గణేశుల రవి, వేంరెడ్డి కృష్ణారెడ్డి,తుమ్మలపల్లి రమేష్, గుర్రం శ్రీనివాసరావు, ఎర్రి నరసింహారావు, కటిక కిరణ్ కుమార్, హనుమాన్ బుద్ధిసాగర్, పొట్టేటి జనార్దన్ రెడ్డి, బ్రహ్మారెడ్డి, గౌడుగునూరి లచ్చిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, గోవిందు శ్రీనివాసరావు,
అంజయ్య, కాంతారావు, బసవయ్య, మాజీ జెడ్పిటిసిలు మకార ప్రసాద్, కంచెపోవు వెంకటేశ్వర్లు, ఎక్కిరాల నాగేశ్వరరావు,
నాగేశ్వరరావు,రైతు సోదరులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు,
అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయం..

## వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాసు నాయక్..






ఖమ్మం/ వైరా జూలై 18 (అక్షరంన్యూస్)
ఖమ్మం జిల్లా వైరా మండలం ఖానాపురం గ్రామంలోని రైతు వేదికలో రైతులు రైతు రుణమాఫీ సంబరాలను ఘనంగా నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైరా ఏమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని ఎమ్మెల్యే రామదాసు నాయక్ రైతులు వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన రెండు లక్షల రూపాయల రుణమాఫీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేసి చూపించారని అన్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని అన్నారు. రాష్ట్రంలో ఉన్న రైతులు పేదలు ఆనందంగా ఉండేందుకు సంక్షేమ పథకాలు అమలు చేశారని అన్నారు గ్యారంటీ పథకాలను ఆరు నెలల్లో అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దేనిని అన్నారు వైరా నియోజకవర్గ వ్యాప్తంగా 100 కోట్లపై చిలుకు రైతులకు రుణమాఫీ వర్తించిందని అన్నారు. ఈ సందర్భంగా రైతులు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శీలం వెంకట నర్సిరెడ్డి,రాంపూడి రోశయ్య, మండల కాంగ్రెస్ నాయకులు మచ్చ బుజ్జి జిల్లా మైనార్టీ సంఘం ఉపాధ్యక్షులు షేక్ రఫీ మౌలాలి, ఆళ్లపర్తి హరినాథ్, పమ్మి అశోక్, బోళ్ల గంగారావు, పనితి శీను, చప్పడి వెంకటేశ్వర్లు, బీడీకే రత్నం, మట్టూరి కృష్ణారావు, గన్నవరం ఎంపీటీసీ, కిసాన్ కేత్ మండల కన్వీనర్ చింత నిప్పు మాధవరావు, సౌజన్య, యన్నం వెంకట కోటిరెడ్డి, గుత్తా రామారావు, వ్యవసాయ శాఖ అధికారులు కరుణ శ్రీ, పవన్ కుమార్, రైతు సంఘం నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ చేసినందున సంబరాలు



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా జూలై 18 అక్షరం న్యూస్ :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ చేసినందున కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు.లబ్ధి పొందిన రైతులు హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్దనుండి రైతు వేదిక వరకు కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఏవో నాగార్జున ఆధ్వర్యంలో రైతు వేదికలో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ను రైతులతో మమేకమై నిధుల విడుదల చేసే కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా తిలకించారు.ఈ సందర్భంగా సారయ్య గౌడ్ మాట్లాడుతూ రైతులను మోసం చేసే ప్రభుత్వం కాదని, రైతులను ఆదుకునే ప్రభుత్వం కాంగ్రెస్ వారు అన్నారు.అనంతరం రైతులకు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గాదరవేణ సదయ్య, కో ఆప్షన్ చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, సత్యనారాయణ రెడ్డి,ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు రైతులు,మహిళా రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం ఎటు పోయింది శీర్షికకు స్పందించిన జిల్లా అధికారులు...





**మహబూబాబాద్ /గార్ల /జులై 18/అక్షరం న్యూస్...**
మానవత్వం ఎటుపోయింది అని అక్షరం దినపత్రిక లో ప్రచురితం అయినా శీర్షికకు స్పందించిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,, గార్ల-బయ్యారం మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ జీనత్ కుమార్ మరియు ముగ్గురు కుమారులు స్పందించి వారి యొక్క తల్లిని పెద్ద కుమారుడు గాడేపల్లి శ్రీనివాస్,చిన్న కుమారుడు గాడేపల్లి కృష్ణ తల్లి బాగోగుల చూసుకుంటానని గార్ల తహసీల్దార్ రవీందర్ సమక్షంలో హామీ ఇచ్చారు.తహసీల్దార్ రవీందర్ మాట్లాడుతూ,ముగ్గురు అన్నదమ్ములకు కౌన్సిలింగ్ ఇచ్చి భవిషతలో ఇలాంటి సమస్య వాటిల్లాకుండా చూసుకోవాలని తెలియచేశారు. ఈ సమస్య పరిష్కరానికి కృషి చేసిన సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందుకూరు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు షైక్ యాకుబ్ పాషా,గార్ల మండల యూత్ నాయకులు భూక్యా బాబూలాల్,ప్రింటర్ మరియు ఎలక్ట్రాన్ మీడియా, అక్షరం దినపత్రిక లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎంపీ రఘురామరెడ్డి, రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరిలకు సన్మానం

**ఖమ్మం/వైరా జూలై 18 (అక్షరంన్యూస్)**
ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా గెలుపొందిన రామ సహాయం రఘురాం రెడ్డి ని, అదేవిధంగా రాజ్యసభ సభ్యురాలుగా శ్రీమతి రేణుక చౌదరి ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా వీరిరువుర నీ ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కట్ల రంగారావు సన్మానించారు. ఖమ్మం జిల్లా అభివృద్ధిలో ఇద్దరు ఎంపీలు కీలకపాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ఎంపీలను సన్మానించిన వారిలోకాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల. సంతోష్, కట్ల నాగరాజు, నంద్రు నాగరాజు, పఠాన్ సల్మాన్ ఖాన్ తదితరులు ఉన్నారు.



## ఏకకాలంలో రైతు రుణమాఫీ తో పండగ వాతావరణం...

**వద్లమూడి దుర్గాప్రసాద్ పిఏసిఎస్ చైర్మన్...**



**మహబూబాబాద్ /గార్ల /జులై 18/అక్షరం న్యూస్...**
రాష్ట్రవ్యాప్తంగా ఏకకాలంలో రైతు రుణమాఫీ పట్ల గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొందని గార్ల మండల పిఏసిఎస్ చైర్మన్ వద్లమూడి దుర్గాప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల కేంద్రంలో ని రైతు వేదికలో జరిగిన రైతు సదస్సు అనంతరం భారీ ప్రదర్శన తో పట్టణంలోని పురవిధులలో రైతులతో కలిసి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం వద్లమూడి దుర్గాప్రసాద్ మాట్లాడారు, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఏకకాలంలో రుణమాఫీ చేయడం పట్ల రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు రైతుల పక్షాన ఉంటుందని, రైతు రుణమాఫీతో మరోసారి నిరూపితమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలను జీర్ణించుకోలేకనే ప్రతిపక్ష పార్టీలు తమ అక్కసు వెళ్లగక్కుతున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని, రైతుల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు జాటోత్ ఝాన్సీ లక్ష్మి, గార్ల మేజర్ గ్రామపంచాయతి మాజీ సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, ఇల్లందు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్యా నాగేశ్వరావు,ఎంపీపీ భట్టు నాగరాజు,మాజీ ఎంపీపీ రూపబాయి, మంద రాము,గంగావత్ రాంసింగ్, మాలోత్ మాన్ సింగ్, ఎం. సురేష్ నాయక్, యాకుబ్ పాషా,లాల్ సింగ్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ ప్రకటనలో సీఎం రేవంత్ రెడ్డి తో వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..

**ఖమ్మం/ తల్లాడ జూలై 18 (అక్షరంన్యూస్)**



రైతు రుణమాఫీ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితో కలసి ఉన్న సమయంలో పెదవాగు వరద ఉధృతిలో చిక్కిన వారి నుంచి రక్షించమని సందేశం రాగా తక్షణమే సీఎం ప్రత్యేక కార్యదర్శి శేషాద్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడి హెలి కాప్టర్ సాయంతో కాపాడాలని కోరారు. తక్షణమే స్పందించిన ముఖ్యమంత్రి హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ రావడానికి సమయం పడుతుందనే ఉద్దేశ్యంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ తో మాట్లాడి తక్షణమే హెలి కాప్టర్ ఏలూరు నుంచి వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవడం జరిగింది. అదే విధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఎస్పీ లతో మాట్లాడి ఘటనా స్థలికి తక్షణమే వెళ్లి ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందాలతో, హెలి కాప్టర్ తో సహాయ చర్యలు పర్యవేక్షించి కాపాడాల్సిందిగా మంత్రి తుమ్మల ఆదేశించారు.పెదవాగు ప్రాజెక్ట్ గేట్లు సాంకేతిక లోపంతో మొరాయించడంతో కట్ట పై నుంచి వరద నీరు పోటెత్తడం తో కట్ట తెగకుండా ఇసుక బస్తాలతో పటిష్ట పరచాలని ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ కు ఆదేశాలు జారీ చేశారు మంత్రి తుమ్మల, పెదవాగు ప్రాజెక్ట్ పరిధిలో గల లోతట్టు గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పోలీస్ మరియు రెవిన్యూ యంత్రాగం కు ఆదేశాలు జారీ చేసారు.భాదితులు ప్రాణాలను రక్షించిన ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందానికి పోలీస్ వారికి కృతజ్ఞతలు తెలిపారు

## రుణమాఫీ కార్యక్రమాన్ని వీక్షించించిన మండల రైతులు.

**నాగర్ కర్నూల్ జిల్లా/ తెల్కపల్లి/ జులై 18( అక్షరం న్యూస్)**
రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నా పంట రుణాల మాఫీని గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా రుణమాఫీ లాంచనంగా ప్రారంబించి లబ్ధిదారుల తో వీడియో కాన్ఫరెన్స్ లో ముఖాముఖి మాట్లాడడం జరిగింది. మండల పరిధిలోని పెద్దూరు. రైతు వేదిక లో తెలకపల్లి మండలంలోని వివిధ గ్రామాల రైతులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని వీక్షించడం జరిగిింది . రుణమాఫీ రైతుల ఖాతాలకు నేరుగా డబ్బులు జమ చేయడం కూడా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం మొదటగా రూ.లక్ష లోపు ఉన్న రుణాలను మాఫీ చేయడం జరిగిందని మిగతా రైతులకు కూడా మాఫీ చేయడం జరుగుతుందని, ఏవైనా సమస్యలు ఉంటే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాం లాల్ , ఏడిఏకనకరాజు , ఎంపీడీఓ కృష్ణయ్య , బిటబి బ్యాంక్ పెద్దూరు మేనేజర్ మోహన్ , పిఏసిఎస్ ఉపాధ్యక్షులు యాదయ్య ,మాజీ జెడ్పీ టిసి సుమిత్ర , మాజీ ఎంపిపి పర్వతాలు, ఏట తెలకపల్లి సందీప్ రెడ్డి, పెద్దూరు ఏఇఓ రమేష్ రెడ్డి, వివిధ గ్రామాల ఏఇఓ లు, వివిధ గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.



## తెల్కపల్లి మండలంలో ఘనంగా మొహరం వేడుకలు.

గౌరారం లో పీర్ల కు మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్సీ గోరటి వెంకన్న.



**నాగర్ కర్నూల్ జిల్లా/తెల్కపల్లి/ జూలై 18 (అక్షరం న్యూస్)**
హిందూ ముస్లింల సఖ్యతకు మతసామరస్యానికి చిహ్నంగా ప్రజలు అత్యంత వైభవంగా వారం రోజులపాటు నిర్వహించుకుంటున్న మొహరం వేడుకలు గురువారం వైభవంగా ముగిశాయి.
మొహరం సందర్భంగా బుధవారం రాత్రిప్రజాకవి ,వాగ్గేయకారుడు ,ఎమ్మెల్సీ గోరటి వెంకన్న సొంత గ్రామం మండల పరిధిలోని గౌరారం లో పీర్లకు తన మొక్కుబడులు చెల్లించుకుని మొహరం సంబరాలలో పాల్గొన్నారు. అదేవిధంగా తెలకపల్లి మండల కేంద్రంతో పాటు
మండలంలోని పెద్దూరు, గౌరారం, రాకొండ, లక్నారం, ఆలేరు, చిన్న ముద్దునూరు, అనంతసాగర్, బండపల్లి, గౌరెడ్డిపల్లి, కమ్మరెడ్డిపల్లి , బొప్పల్లి, అనంతసాగర్, తదితర గ్రామాలలో ప్రజలు, భక్తులు మొహర్రం వేడుకలను ఘనంగా నిర్వహించారు. పీర్లలకు మొక్కుబడులు ఉన్నవారు గురువారం ఉదయం పొట్టేళ్లతో కందూరు నిర్వహించి తమ భక్తిని చాటుకుంటారు. భక్తులు వివిధ వేషధారణతో మండల ప్రజలను అలరించారు. బెల్లం పానకం తయారు చేసి ప్రజలకు పంచి పెట్టారు. చివరి రోజు అందరూ కలిసి అలాయ్ ఆడారు. అనంతరం పీర్లకు బొంగులు చల్లుతూ "దట్టిలన్న మాయలేదు పోతాదేమో కాసిమ" అంటూ పాటలు పాడుతూ పీర్లకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డివైడర్‌ని ఢీకొని వ్యక్తి మృతి

**రాజన్న సిరిసిల్ల జిల్లా /ఎల్లారెడ్డిపేట /అక్షరం న్యూస్/ జూలై 18**



ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామానికి చెందిన వడ్డే వేముల బాలు ( 35 ) గురువారం రాత్రి 7-40 గంటల ప్రాంతంలో బొప్పాపూర్ నుండి ఎల్లారెడ్డిపేట వైపు ద్విచక్ర వాహనం పల్సర్ టి ఎస్ జి జీరో 654 నెంబర్ పై వెళుతూ డివైడర్ కు కామారెడ్డి సిరిసిల్ల ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న రాచర్ల గొల్లపల్లి శివారు లోని రెడ్డి మెస్ సమీపంలో అతివేగంగా గుద్దుకొని తల పగిలి స్పాట్ డెడ్ అయ్యాడు , పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది, సంఘటన స్థలం నుంచి వాహన దారులు ఎల్లారెడ్డిపేట పోలీసులకు సమాచారం అందించగా, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు

## అన్నదాత సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**పెద్దపల్లిలో రుణమాఫీపై రైతులతో ఎమ్మెల్యే బైక్ ర్యాలీ**
**రైతులకు అండగా కాంగ్రెస్ సర్కార్**
**రుణమాఫీ దేశంలోనే చారిత్రాత్మకం..**
**సన్నారకం వడ్లకు క్వింటాలకి 500 బోనస్ చెల్లించి కనుగోలు చేస్తాం**
**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు**



**పెద్దపల్లి టౌన్ జూలై 18 అక్షరం న్యూస్**
అన్నదాత సంక్షేమమే ప్రజా ప్రభుత్వ కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రైతులతో కలిసి క్యాంపు కార్యాలయం నుండి బైక్ ర్యాలీతో వెళ్లి జెండా చౌరస్తా వద్ద బాణా సంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు స్వీట్లు పంపిణీ చేసి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు అనంతరం ఎమ్మెల్యే విజయరామరావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు రెండు లక్షల రైతు రుణమాఫీ చేయడం సంతోషకరమని ఇందులో భాగంగా మొదటి విడతలో రాష్ట్రంలోని 11.50 లక్షలకు మంది రైతులకు రూ.6098 కోట్లు ఏకకాలంలో రుణమాఫీ అమలు చేసిన ఘనత రేవంత్ సర్కార్ దేనని కొనియాడారు కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారంగా ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రూపాయల రుణమాఫీ అమలు చేయడం దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన శుభపరిణామమని అన్నారు దేశానికి అన్నం పెట్టే రైతున్న అప్పుల ఊబి నుండి ఆశల సాగు క్షేత్రం వైపు నడిపించే బృహత్తర సాహసం రైతు రుణమాఫీ పథకం అని అన్నారు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నా ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేస్తున్నామని పేర్కొన్నారు రైతు రుణమాఫీతో పెద్దపల్లి నియోజకవర్గంలో దాదాపు 17 వేల మంది రైతులకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు మరో 2 వేల మంది రైతులకు వివిధ బ్యాంకుల్లో పొందిన రుణాలకు రుణమాఫీ వర్తించేలా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు దృష్టికి తీసుకెళ్ళి న్యాయం చేస్తానని భరోసా ఇచ్చారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వెన్నంటి ఉంటుందని అభయమిచ్చారు రానున్న పంటకాలానికి సన్న వడ్లను క్వింటాల్ కు రూ.500 బోనస్ చెల్లిస్తామని ప్రకటించారు రైతు బీమా పంటల బీమా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు రుణమాఫీతో పెద్ద ఎత్తున రైతులు రాష్ట్ర వ్యాప్తంగా పండుగ చేసుకుంటున్నారని తెలిపారు. ఈ దశాబ్దపు అతి పెద్ద వేడుక రైతన్నలకు రుణమాఫీ పండుగ అని ఎమ్మెల్యే పేర్కొన్నారు రుణమాఫీ చేసిన సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క జిల్లా మంత్రి శ్రీధర్ బాబు రాష్ట్ర మంత్రులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టుల రైల్వే రాయితీ పు:నరుద్ధరణ పై రేణుకా చౌదరికి ఐ జే యు వినతి..



ఖమ్మం/తల్లాడ జూలై 18 (అక్షరంన్యూస్)
జర్నలిస్టులకు గతంలో ఉన్న రైల్వే రాయితీ సౌకర్యాన్ని పు:రుద్ధరించాలని టి యుడబ్ల్యు జే ఐజేయు ఆధ్వర్యంలో గురువారం రాజ్యసభ సభ్యురాలు, కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరికి వినతి పత్రాన్ని అందజేశారు. కోవిడ్ కి ముందు దేశ వ్యాప్తంగా జర్నలిస్టుల కుటుంబ సభ్యుల కు రైల్వే ఛార్జీలో 50 శాతం రాయితీ ఉండేదని, కోవిడ్ అనంతరం ఆ సౌకర్యాన్ని కేంద్ర ప్రభుత్వం నిలిపి వేసిందని టీ యూ డబ్ల్యూ జే ఐజేయు జిల్లా నాయకులు రేణుకా చౌదరికి విన్నవించారు. త్వరలో జరిగే పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ఈ విషయంపై రాజ్యసభలో మాట్లాడి కేంద్రంపై వత్తిడి తీసుకొచ్చి రైల్వేచార్జిలో జర్నలిస్టు కుటుంబ సభ్యులకి 50 శాతం రాయితీ ని పునరుద్ధరింపజేసేందుకు కేంద్రం పై వత్తిడి తీసుకురావాలని ఈ సందర్భంగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యు జే ఐజేయు జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్ రావు ,జిల్లా నాయకులు నలజాల వెంకటరావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ ,టియూడబ్ల్యుజే నగర అధ్యక్షులు మైసా పాపరావు, కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాసరావు, ఏలూరి వేణుగోపాల్,జి. నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు. సౌకర్యం పునరుద్ధరించేందుకు కేంద్ర పై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.

# ఉపాధ్యాయుల జాడేది ...?

**మండల ప్రజా పరిషత్ ప్రాథమిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో తాళం తీయలేదులి వారంరోజుల నుంచి ఉపాధ్యాయుల ఇష్టారాజ్యం**

మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ జూలై 18 (అక్షరం న్యూస్) గంగారం మండల కేంద్రము లో ని కోమట్లగూడెం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల లో ఉపాధ్యాయురాలు కోసం పిల్లలు ఎదురు చూస్తున్నారు ఉదయం 9:45 గంటలైనా ఉపాధ్యాయులు పాఠశాల కు రాకపోవడంతో వచ్చే పిల్లలకు తాళం వేసి ఉండడంతో తిరిగి పిల్లలు ఇంటికి వెళ్లి పోయారు 9.45తర్వాత ఉపాధ్యాయులు రాక




దింతోకోమట్లగూడెం గ్రామ (పంచాయతీ పిల్లలకు అందుబాటులో ఉపాధ్యాయులు లేక పోవడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాద్యాయుల సిబ్బంది ఇష్టా రీతిన వ్యవహరించడం సరికాదని గ్రామ (ప్రజల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి దీనిపై మండల అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరారు

## రాత్రి సమయంలో ఇసుక సరఫరా చేయవద్దు.



తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి.

సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), జూలై 18, అక్షరం న్యూస్.

రాత్రి సమయంలో ఇసుక రవాణా చేస్తే ట్రాక్టర్లను సీజ్ చేస్తామని సుల్తానాబాద్ తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి హెచ్చరించారు. బుదవారం రోజు తహశీల్దార్ కార్యాలయంలో ఇసుక రవాణా చేసే ట్రాక్టర్ డ్రైవర్ల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ మానేరు వాగు నుండి అవసరాల కోసం ఇసుకను రవాణా చేస్తున్నారనీ, రాత్రి పగలు తేడా లేకుండా ఇసుక రవాణా జరుగుతుందని, ఇకపై రాత్రి సమయంలో ఇసుక రవాణా చేయవద్దని, ట్రాక్టర్ డ్రైవర్ల కు సూచించారు. ఉదయం 6 నుండి సాయంత్రం 6 గంటల వరకే ఇసుక రవాణా చేయాలని, సాయంత్రం 6 గంటల నుండి తెల్లవారు జామున 6 గంటల వరకు ఇసుక రవాణా చేస్తే భారీ జరిమానా విధిస్తూ ట్రాక్టర్లను సీజ్ చేస్తామని హెచ్చరించారు. రెవెన్యూ శాఖ పోలీస్ శాఖ మైనింగ్ శాఖల నిఘా ఉంటుందని, వివరించారు. ఎస్.ఐ.శ్రావణ్ కుమార్, శిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ అమలుకు పకడ్బందీ చర్యలు...



రైతులకు ఇబ్బంది లేకుండా అన్ని బ్యాంకులలో హెల్ప్ డెస్క్ ఏర్పాట్లు...

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్...

మహబూబాబాద్ /గార్ల /జులై 18/అక్షరం న్యూస్...

మహబూబాబాద్ జిల్లా,కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, సంబంధిత అధికారులు వ్యవసాయ, సహకార, బ్యాంకర్స్,లతో కలిసి రైతు రుణమాఫీ (పథకం) కార్యక్రమంపై తీసుకోవలసిన చర్యలు గురించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే, రైతు రుణమాఫీ కార్యక్రమం జిల్లాలో పకడ్బందీగా నిర్వహించుటకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 27, వేల 249, మంది రైతు కుటుంబాలకు ఈ రుణమాఫీ వర్తిస్తుందని, ప్రభుత్వ నిబంధనల మేరకుఈ పథకం స్వల్పకాలిక పంట రుణాలకు,తేదీ . 12డిసెంబర్,2018, లేదా ఆ తరువాత మంజూయిన లేక రెన్యువల్ అయిన రుణాలకు, 09-డిసెంబర్, 2023, తేదీ నాటికి బకాయి ఉన్న పంట రుణాలకు ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. మొదటి విడత 1, లక్ష వరకు,

రెండవ విడత 1,లక్షల 50 వేల వరకు, మూడవ విడత 2 లక్షల వరకు దశలవారీగా రుణమాఫీ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ పథకంలో ప్రయోజనం పొందే లబ్ధిదారుల జాబితాను అన్ని మండల ప్రజా పరిషత్ కార్యాలయాలు, రైతు వేదికలు, తహసిల్దార్ కార్యాలయాలలో ప్రదర్శించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని సుమారు (62) బ్యాంకులు, సహకార శాఖ (6) బ్యాంకులు, (18 ) సహకార శాఖ సొసైటీల ద్వారా రైతులకు నేరుగా వారి వారి ఖాతాలలో రుణమాఫీ సొమ్ము జమవుతుందని, ప్రతి బ్యాంకుకు ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ రైతు రుణమాఫీ (పథకం) కార్యక్రమంలో భాగంగా ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా కేంద్రం వ్యవసాయ శాఖ కార్యాలయంలో (గ్రీవెన్స్ సెల్), ప్రత్యేక హెల్ప్ లైన్ నెంబర్లు , జి సుమలత, ఏఎస్ఓ, 7036081844,సుధాకర్, 9959493403, అరవింద్, 9381097902,ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఈ నెంబర్లో సంప్రదించాలని సూచించారు. ఈ రైతు రుణమాఫీ కోసం వచ్చే రైతులకు పూర్తిగా సహకరిస్తూ వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్యాంకర్లు, రెవెన్యూ, వ్యవసాయ, సహకార శాఖ అధికారులు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ ఏడి కె.అభిమన్యుడు, డిసిఓ సత్యనారాయణ, ఎల్డిఎం మూర్తి, జిల్లా నోడల్ అధికారి జి.సారయ్య ,బ్యాంకర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యాసంస్థల్లో సకల సౌకర్యాల కల్పనకు కృషి

- విద్యపై నమ్మకాన్ని కలిగించాలి..
- జూనియర్ కళాశాలలో రోడ్డు, బోరు ఏర్పాటుకు శంకుస్థాపన ...
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు...



భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/జూలై18/అక్షరం న్యూస్ :

ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని, ఇప్పటికే నియోజకవర్గంలోని కళాశాలలు, పాఠశాలలకు అదనపు తరగతి గదులు, సైన్స్ ల్యాబులు, నూతన భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయించడం జరిగిందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో రూ.5 లక్షల నిధులతో నిర్మించనున్న రోడ్డు, ఏర్పాటు చేయనున్న తాగునీరు బోరుకు గురువారం అయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థల్లోని నాణ్యమైన విద్య లభిస్తుందనే నమ్మకాన్ని విద్యార్థుల తల్లిదండ్రుల్లో కల్పించాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో పేద విద్యార్థులే చదువుతారని భావన తొలిగినప్పుడే ప్రభుత్వ విద్యాసంస్థలు బలోపేతం అవుతాయని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలతోపాటు, పాలిటెక్నిక్, ఐటిసి, జూనియర్, డిగ్రీ కళాశాలు, పాఠశాల భవనాలు శిథిలావస్థకు చేరుకోవడంతో నూతన భవనాలు నిర్మించేందుకు, సౌకర్యాల కల్పించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి మంజూరికోసం రాష్ట్ర ముఖ్యమంత్రికి, సంబంధిత శాఖ మంత్రికి, ఉన్నతాధికారులకు లేఖలు అందించామని తెలిపారు. శంకుస్థాపన చేసుకున్న పనులు త్వరితగతిన పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటి మొక్కల ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కమిషనర్ శేషాంజన్ స్వామి, డీఈ రవికుమార్, ఏఈ రాము, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, ధర్మరాజు, పల్లపు లక్ష్మణ్, కళాశాల ప్రిన్సిపాల్ కత్తి రమేష్, వైస్ ప్రిన్సిపల్ జాస్తి రమేష్ బాబు, నాయకులు వాసిరెడ్డి మురళి, ఎస్ కె ఫహీమ్, జర్పుల ఉపేందర్, ఖయూమ్, లెక్చరర్లు, సిబ్బంది బండి వెంకటేశ్వరరావు సముద్రాల శ్రీనివాస్ బండి లక్ష్మణ్, శ్రీరాములు, నరసింహారావు, శ్రీనివాస్, హసీనా, అనిత, శంకర్, మేరీ, శంకర్, రాజేందర్, హీనకనకవల్లి, జానీ, శిరీష, గిరి, శ్రీరాములు, రాజా రామ్, రాజు, అచ్యుతరావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంత ప్రజలపై అలసత్వాన్ని విడి, వైద్యులను నియమించాలి...




కందునూరి కవిత ఐద్వా జిల్లా అధ్యక్షురాలు...

మహబూబాబాద్ /గార్ల /జులై 18/అక్షరం న్యూస్...

మహబూబాబాద్ జిల్లా,గార్ల మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ముప్పై పడకల ఆసుపత్రి లో పూర్తి స్దాయిలో వైద్యులను, సిబ్బంది ని నియమించాలని ఐద్వా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు కందునూరి కవిత డిమాండ్ చేశారు. వైద్యులు, సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా )గార్ల మండల కమిటీ అధ్వర్యంలో మూడు రోజుల నిరాహార దీక్షలు అనంతరం మానుకోట జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట అందోళన నిర్వహించారు. అనంతరం కందునూరి కవిత మాట్లాడుతూ, వైద్య మరియు ఆరోగ్య శాఖ ఉన్నతధికారుల నిర్లక్ష్యం, పాలకుల అలసత్వం తో వైద్యులు, సిబ్బంది కొరత ఏర్పడిందని అన్నారు. పూర్తి స్థాయిలో వైద్యులు, సిబ్బంది లేకపోవడం మూలంగా ఏజెన్సీ ప్రాంతమైన గార్ల మండల ప్రజలు అరకొర సేవలతో ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యులు, సిబ్బందిని నియమించాలని గతంలో అనేక దఫాలుగా అధికారులకు విన్నవించిన ప్రయోజనం లేదని అన్నారు. మెరుగైన వైద్యసేవలు అందించేందుకు పూర్తిస్థాయిలో వైద్యులు, సిబ్బంది ని నియమించాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ అద్వైత్య కుమార్ సింగ్ కు ఆసుపత్రి సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో ఐద్వా మండల అధ్యక్ష, కార్యదర్శులు మల్లెల నాగమణి,అలవాల సత్యవతి, నాయకులు చింత మౌనిక, తాళ్లపల్లి రమా, కందునూరి సుజాత, వంగూరి పద్మ, బానోత్ ఝాన్సీ, బాడిశ లక్ష్మి వంగూరి మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మానవాళి మనుగడకు చెట్లే జీవనాధారం మున్సిపల్ చైర్పర్సన్



కూడా పెద్దపల్లి టౌన్ జూలై 18 అక్షరం న్యూస్

మానవ మనుగడకు మొక్కలే ప్రధాన అధారమని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని అన్నారు పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమత రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం పెద్దపల్లి పట్టణంలోని 21వ వార్డు శాంతినగర్ లో చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి చేతుల మీదుగా ఇంటింటికి పండ్ల మొక్కల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ మానవ మనుగడకు ముఖ్యమైన వాటిలో అతి ముఖ్యమైనవి చెట్లు అని చెట్ల యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ పట్టణంలో ప్రతి ఒక్కరు విరివిరిగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని నాటిన మొక్కలను సంరక్షించాలని అన్నారు ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ అనిల్ కుమార్ నర్సరీ ఇంచార్జ్ సదానందం మెప్మా ఆర్ పి అజ్మీత మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దు..
- అత్యవసరమైతే డయల్ 100 కు ఫోన్ చేసి పోలీస్ వారి సేవలు పొందండి :
- ఎస్పీ రోహిత్ రాజు ..



భద్రాద్రి జిల్లా/జూలై18/అక్షరం న్యూస్ :

ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల వలన జిల్లాలోని నదులు, వాగులు, వంకలు, చెరువులు పొంగి ఉధృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉన్నది. కావున కాలి నడకన వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని తెలిపారు. జిల్లా పోలీసు యంత్రాంగం ఇతర శాఖలతో కలిసి ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు , చెరువులు, వాగులు, నదుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వరదల్లో చిక్కుకుని ఆపదలో ఉన్న వారిని రక్షించడానికి ఇప్పటికే జిల్లా పోలీస్ శాఖ తరపున 24ఐ7 అందుబాటులో ఉండేవిధంగా డిడిఆర్ఎఫ్ బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలు ఎవరైనా విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లయితే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసు వారి సేవలను పొందాలని కోరారు. ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని తెలిపారు.

## సంఘటితమైతేనే సమస్యలకు పరిష్కారం :

**-సమిష్టి నిర్ణయాలతో సంఘాన్ని బలోపేతం చేయాలి...**

**-చికెన్ షాప్స్ అసోసియేషన్ మహాసభలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా...**



భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం /జూలై18/అక్షరం న్యూస్ :

చిరువ్యాపారులు చేసుకొని జీవనం సాగించే వారు సంఘటితంగా ఉంటేనే వారు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో గురువారం జరిగిన ఏఐటీయూసీ అనుబంధ చికెన్ షాప్స్ ఓనర్స్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ మహాసభకు అయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. భవన నిర్మాణరంగ సంక్షేమ చట్టం తరహాలో చిరు వ్యాపారులకోసం సంక్షేమ చట్టం ఏర్పాటు చేయాలనీ ఏఐటీయూసీ అనాదిగా పోరాడుతోందని తెలిపారు. ఏఐటీయూసీ, సిపిఐ పోరాటాల ఫలితంగానే కార్మికవర్గానికి, ఉద్యోగులకు అనేక హక్కులు, చట్టాలు ఏర్పడ్డాయని, కార్మికులు, ఉద్యోగులు అనుభవిస్తున్న ప్రతి హక్కు, సౌకర్యం వెనుక ఏఐటీయూసీ, సిపిఐ కృషి ఉందని తెలిపారు. చిరు వ్యాపారులను ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలని, బ్యాంకుల ద్వారా వ్యాపారాభివృద్ధి రుణాలు అందజేయాలని, ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల్లో చిరు వ్యాపారులకు, కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఏఐటీయూసీ అనుబంధ సంఘాలు సమిష్టి నిర్ణయాలతో తమ సంఘాలను బలోపేతం చేయాలనీ, సంఘాల నాయకులు కార్మికులకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించాలని సూచించారు. అనంతరం అసోసియేషన్ నూతన కమిటీని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, జిల్లా కార్యదర్శి గెడ్డాడు నగేష్, కౌన్సిలర్ బోయిన విజయకుమార్, నాయకులు నేరెళ్ల రమేష్, పిడుగు శ్రీనివాస్, చిరువ్యాపారులు, కార్మికులు ఎస్ కె మహబూబ్, ఎండి హబీబ్, నాసర్, బోయపాటి శ్రీను, జగన్, కుమార్, సాదిక్, రాంబాబు, ఎస్ కె ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రుల పర్యటన సందర్భంగా ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు



....పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపీఎస్

...హెలిప్యాడ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనం, మీటింగ్ ప్రాంతాల పరిశీలన

పెద్దపల్లి ప్రతినిధి జులై 18 అక్షరం న్యూస్బీ

రేపు పోత్కపల్లి, కాల్వ శ్రీరాంపూర్ మండల ల పరిధిలోని కొలనూర్, పెద్దరాత్ పల్లి, కాల్వ శ్రీరాంపూర్ ప్రాంతాలలో రాష్ట్ర మంత్రులు డి.శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పోన్నం ప్రభాకర్ పర్యటనకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) తెలిపారు.

సీపీ పెద్దపల్లి కలెక్టర్ శ్రీహర్ష, పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్, ఏసిపి గజ్జి కృష్ణతో కలిసి హెలిప్యాడ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనం,పాలం ఆయిల్ ఫ్యాక్టరీ ఫౌండేషన్ స్టోన్ ప్రాంతం, రెడ్డి ఫంక్షన్ హాల్ లోని పబ్లిక్ మీటింగ్ ప్రాంతాల పరిశీలించి పోలీసు అధికారులతో బందోబస్తు ఏర్పాటు లపై సమీక్షించి అధికారులకు హెలిప్యాడ్, పబ్లిక్ మీటింగ్, శిల పలకాల ప్రారంభోత్సవాల వద్ద ఉండే పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండి అక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్య అతిథులు వెళ్లే మార్గంలో ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా చుడాలని అధికారులకు భద్రతాపరమైన ఆదేశాలు, సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.

## సైబర్ నేరస్తుల పట్ల జాగ్రత్త వహించాలి

**ఎస్సై బి రవికుమార్**



మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ జూలై 18 (అక్షరం న్యూస్) గంగారం మండలం లోని

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ నేపథ్యంలో కొందరు సైబర్ నేరస్థులు ఎదో బ్యాంకు పేరిట వాట్సాప్ ప్రొఫైల్ బ్యాంకు పేరు మరియు పిక్చర్ బ్యాంకు లోగో తో లివాట్స్ యాప్ లో ఏపీకే ఫైల్స్ పంపిస్తున్నారు. దీన్ని మనము ఏక్సెప్ట్ చేస్తే మన వాట్స్ యాప్ వాళ్ళ కంట్రోల్ కీ వెళ్లి పోతుంది, అంతే కాకుండా మన కాంటాక్ట్స్ లో వున్న ప్రతి ఒక్కరికి మెసేజ్ వెళ్ళున్నది దీని ద్వారా సైబర్ నేరస్థులు మన గూగుల్ పే / ఫోన్ పే మరియు యూపీఐ ద్వారా డబ్బులు దోచేస్తున్నారు. ట్రేండింగ్ లో వున్న టాపిక్ ద్వారా ఏపీకే ఫైల్స్ పంపి డబ్బులు కొట్టేస్తున్నారు. కాబట్టి అందరికి మనవి చేసేది ఏమంటే ఏదయినా ఏపీకే ఫైల్స్ వస్తే మీరు ఎట్టి పరిస్థితిలో ఓపెన్ చెయ్యకూడదు. మీ వాట్స్ యాప్ పనిచేయకుంటే వెంటనే రిఇన్స్టాల్ చేసి రిపోర్ట్ ఆప్షన్ లో రిపోర్ట్ చెయ్యండి. ఎవరైనా ఏదయినా నేరానికి గురి అయితే వెంటనే ఎలాంటి ఆలస్యం చెయ్యకుండా 1930 కీ కాల్ చెయ్యండి లేదా డబ్లు.డబ్లు.డబ్లు.సైబరక్రైమ్.గౌట్.ఇన్ లో రిపోర్ట్ చెయ్యండి. ఎస్సై బి రవికుమార్ సంప్రదించాలని సూచించారు.

## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు




మహబూబాబాద్ జిల్లా/ కొత్త గూడ/ జూలై 18 (అక్షరం న్యూస్) కొత్త గూడ మండలం లోని

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతు డిక్లరేషన్ లో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం నేడు 11.50 లక్షల మందికి రైతన్నలకు రుణమాఫీ ఆగస్టు 15 లోపు మూడు విడతలుగా ఏకకాలంలో రెండు లక్షల రైతు రుణమాఫీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు కేబినెట్ మంత్రులకు పాలాభిషేకం చేశారు గతంలో రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం ది. రైతును రాజును చేయడమే కాంగ్రెస్ లక్ష్యం తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ శ్రీమతి దనసరి అనసూయ సీతక్ కాంగ్రెస్ పార్టీ ములుగు (అసెంబ్లీ) జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్ వారి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ కొత్తగూఢ మండల అధ్యక్షులు వద్ద సారయ్య నేతృత్వంలో పాలాభిషేకం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి, కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లావణ్య వెంకన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రూప్సింగ్, గుమ్మడి సమ్మయ్య కొత్తగూడ టౌన్ అధ్యక్షుడు, ఇర్ప రాజేశ్వర్ రావు సర్పంచ్, హాలవత్ సాలుకి సురేష్ ఎంపిటిసి కొత్తగూడ , బొల్లు రమేష్ మార్కెట్ డైరెక్టర్, సల్మాన్ పాషా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు, సయ్యద్ మండల కో ఆప్షన్, మౌలానా, కట్రోజు బిక్షపతి బీసీ సెల్ నాయకులు, ఈరియా నాయక్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు, దనుసరి సారంగపాణి, ఈసం స్వామి సర్పంచ్, దేవేందర్, పెనుక వెంకన్న, తదితరులు పాలాభిషేకం చేశారు

## మల్కాపూర్ జంగాలపల్లి శాలపల్లి లో విద్యుత్ అధికారుల పర్యటన



జ్యోతి నగర్ జులై 18 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ 5 వ డివిజన్ పరిధిలో నిత్యం విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని వస్తున్న ఫిర్యాదుల మేరకు గురువారం ఎన్పీడీసీఎల్ అధికారులు జంగాలపల్లి మల్కాపూర్ శాలపల్లి గ్రామాల్లో పర్యటించారు. విద్యుత్తు లైన్ల ట్రాన్స్ఫర్మర్లను పరిశీలించారు. విద్యుత్ సరఫరా లో నిరంతరం అంతరాయం కలగడం లో పవర్ రావడం తదితర సమస్యలను కాంగ్రెస్ నాయకులు ఎండీ రహీమ్ ఎమ్మెల్యే దృష్టికి మరియు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. పెద్దపల్లి ఎంపీడీసీఎల్ ఎస్ ఈ సుదర్శన్ విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతున్న మల్కపూర్ జంగాలపల్లి శాలపల్లీ ప్రాంతాల్లో పర్యటించి సమస్యలను పరిశీలించారు సమస్యను పరిష్కారం కోసం విద్యుత్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

## రైతులకు రుణమాఫీ చేసినందుకు గోదావరిఖని చౌరస్తాలో సీట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



జ్యోతి నగర్ జులై 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రైతు పంట పథకం రుణమాఫీ2024 మార్గదర్శకాలు విడుదల చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేస్తూ దీనికి సహకరించిన రాష్ట్రమంత్రివర్యులు శ్రీధర్ బాబు కి శుభాకాంక్షలు తెలియజేస్తూ స్థానిక చౌరస్తాలో గురువారం ఉదయం ఉదయం 10 గంటలకు స్వీట్ల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అక్కడ గమిగుడిన ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. తపాకాయలు పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ అనిల్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహంకాళి స్వామి బొంతల రాజేష్ సుదర్శన్ రాజిరెడ్డి ఆసిఫ్ కార్పోరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదిక లో రుణమాఫీ సంబరాలు



మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ జూలై 18 (అక్షరం న్యూస్) గంగారం మండలంలోని గంగారం రైతు వేదికలో రైతులకి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చే ఋణమాఫీ 2024 కార్యక్రమాన్ని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు లాంచనంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మండల రైతులు గంగారం రైతు వేదికలో ( దృశ్య శ్రవణ మాధ్యమం) వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ద్వారా వీక్షించడం జరిగింది. దీనిలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా పలువురు రైతులతో ముఖ్యమంత్రి గారు ముఖాముఖిగా మాట్లాడడం జరిగింది అలాగే గంగారం మండలంలోని వివిధ గ్రామాల రైతులు గంగారం రైతు వేదికలో పెద్ద సంఖ్యలో హాజరు కావడం జరిగింది. ఏకకాలంలో రైతుల పంట రుణాలను మాఫీ చేసే కార్యక్రమాన్ని మొదలు పెట్టినందుకు రైతులందరూ గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారికి అలాగే వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు గారికి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మల్లు గారికి కృతజ్ఞతలు తెలియజేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జడ్పీటీసీ ఈసం రమ సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మీనారాయణ అలాగే తహసిల్దార్ ఇ రాము ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ విస్తరణ అధికారులు యం మునిప్రసాద్ యం కిషోర్ కుమర్ ఎన్ దరనీష్ యండి అంకుశావాలి గారు మరియు మండల ముఖ్యులు వివిధ గ్రామాల నుంచి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## ఓసి టు ప్రమాద బాధిత కుటుంబాలను కలిసి పరామర్శించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



జ్యోతి నగర్ జులై 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సింగరేణి ఓసీపీ 2 లో జరిగిన ప్రమాదంలో మరణించిన కార్మికుల మృతదేహాలను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శీను బాబు మినిమం వేజ్ బోర్డు మెంబర్ జనక్ ప్రసాద్ గోదావరిఖనిసింగరేణి ఏరియా హాస్పిటల్ సందర్శించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా నిలుస్తామని బాధ్యులను అధికారులపై కఠిన చర్యలు చేపట్టాలని సింగరేణి యజమానికి సూచిస్తూ కార్మిక కుటుంబాలను ప్రభుత్వం పరంగా అండగా ఉంటామని తెలిపారు.లి-ఆరీ-3 పరిధిలోని ఓసీపీ-2లో మట్టికుప్పలు మీదపడి ఇద్దరు కార్మికులు మృతిచెందడం బాధాకరమని రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ దుద్దిల్ల శ్రీను బాబు అన్నారులి.-పైప్లాన్ మరమ్మతులు చేస్తుండగా మట్టికుప్పలు మీద పడి ఫిట్టర్ వెంకటేశ్వర్లు, జనరల్ మజూర్ విద్యసాగర్ మృతిచెందడం బాధకరమన్నారు.-మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు-మరో కార్మికునికి తీవ్ర గాయాలు కాగా వారిని స్థానిక గోదావరిఖని లోని సింగరేణి ఏరియా ఆసుపత్రి చేర్చగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.-అక్కడున్న సింగరేణి సంబంధిత అధికారులతో మాట్లాడి కార్మిక కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## రైతు రుణమాఫీ సందర్భంగా భారీ వర్షం లో ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించిన ఎమ్మెల్యే మక్కాన్సింగ్



జ్యోతి నగర్ జులై 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

లిరైతు 2 లక్షల రూపాయల. రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా మేడిపల్లి గ్రామంలో రైతు వేదిక వద్ద నిర్వహించిన రైతు సదస్సుకు రామగుండం శాసన సభ్యులు మక్కాన్సింగ్ గురువారం ట్రాక్టర్ ర్యాలీతో వెళ్లారు. ఎఫ్ సి ఐ కస్ రోడ్డు వద్ద కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అసిఎఫ్ భాష కత్తిరిమల రమేష్ ఎమ్మెల్యేకు శాలువాలతో సత్కరించారు. లక్ష రూపాయలు రుణమాఫీ చేసిన సందర్భంగ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకుంటున్న సంబరాల్లో భాగంగా ఎఫ్ సి ఐ నుండి ఎన్టిపిసి మేడిపల్లి చౌరస్తా వరకు ట్రాక్టర్ వాహనం రామగుండం ఎమ్మెల్యే మక్కన్ ఫజ్ సింగ్ రాజ్ ఠాకూర్ స్వయంగా నడుపుతూ ర్యాలీగా వెళ్లారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రామగుండం లిఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, కాంగ్రెస్ క ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజా పాలనలో రాష్ట్ర ప్రజలకు అన్ని సంక్షేమ ఫలాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. తాము ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నట్లు పేర్కొన్నారు. రుణమాఫీ ఇవ్వడం ద్వారా రాష్ట్రంలో రైతులకు మేలు కలుగుతుందని అన్నారు.రుణమాఫీ పంపిణీ చేస్తే రాజీనామా చేస్తానని ప్రకటించిన బిఆర్ఎస్ నేత హరీష్ రావు రాజీనామాకు సిద్ధంగా ఉండాలన్నారు లిఈ కార్యక్రమంలో మేయర్ అనిల్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భరత్ గౌడ్ రమేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారులి

## భీమిని పట్నం ప్రజల ఆలోచన స్ఫూర్తి దాయకరం... సొంత ఖర్చుతో పూడిక తీయించి మట్టి పోయించారు




జ్యోతి నగర్ జులై 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఎన్టిపిసి రెండోవ డివిజన్ భీమిని పట్నం లోని ప్రధాన గల్లీ రోడ్డు నుండి నిత్యం వందలాది ప్రజలు పనులకు వెళుతూ పనులు ముగించుకొని రాత్రి వేళల్లో ఇంటికి వస్తున్నా తరణంలో వర్షం కురిసిన సమయంలో రోడ్డు పక్కనే ఉన్న డ్రైనేజ్ నీళ్లు బయటికి రావడంతో స్థానిక ఇబ్బంది పడుతున్నారు..గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా కొన్ని సంవత్సరాలగా పూడిక తియ్యక కాలువ నిండి వర్షం పడ్డప్పుడల్ల నీళ్లు రోడ్డు పైనే నిలుస్తున్నా విషయాన్ని అనేక సార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వారు పట్టించుకోక పోవడంతో రెండోవ డివిజన్ భీమిని పట్నం కు చెందిన స్థానికులు సొంత డబ్బులు వెచ్చించి గురువారం రోజున డ్రైనేజ్ కాలువలో పేరుకుపోయిన పూడికను తీయించారు. దీంతో ఈ రహదారి పాదాచారులకు ఇక్కట్లు లేకుండా చేసింది. ఎవ్వరో వస్తారు ఎదో చేస్తారని ఎదురు చూడకుండా ఒక బాధ్యత గల పౌరులుగా తమ కర్తవ్యాన్ని నిర్వహించిన తీరు స్ఫూర్తి దాయకమని కాంగ్రెస్ పార్టీ రెండోవ డివిజన్ అధ్యక్షుడు మడిపెల్లి మల్లేష్ అన్నారు భీమిని పట్నం ప్రజల సమస్యను పార్టీలకు అతీతంగా పరిస్కారం చేసిన స్థానికులకు మరియు యువకులకు ఈ సందర్భంగా రెండోవ డివిజన్ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని మడిపెల్లి మల్లేష్ అన్నారు ఈ కార్యక్రమంలో.బీజేపీ నాయకులు బండి అనిల్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉట్నూరి కిరణ్,స్థానికులు మహ్మద్ అబ్బాస్, లక్ష్మీకాంతం, నరసయ్య ,గడ్డం శంకర్, కోటేశ్వర్, పద్మా ,సుజాత,అడ్వకేట్ రాజు, కాంట్రాక్టర్ రాజిరెడ్డి తో పాటు కాలని వాసులు పాల్గొన్నారు

## గంజాయి, మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన ఏసిపి

**చెడు అలవాట్లకు బానిసలై భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు : గోదావరిఖని ఏసీపీ రమేష్లి**




జ్యోతి నగర్ జులై 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ గారి ఉత్తర్వుల ప్రకారం రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్., ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో ప్రతి నెల మూడవ బుధవారం మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవం కార్యక్రమం లో భాగంగా గురువారం గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీ కాకతీయ జూనియర్ కాలేజీ లో గంజాయి, మాదక ద్రవ్యాల వాడకం, వాటి వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమం గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గోదావరిఖని ఏసిపి ఏం రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏసీపీ రమేష్ మాట్లాడుతూ.. గంజాయి తదితర మాదగద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన అవసరమని అన్నారు. విద్యార్థులు గంజాయి మాదక ద్రవ్యాలకు, సిగరెట్, గుట్కా, ఆల్కహాల్ వంటి చెడు అలవాట్లకు ఆకర్షితులు కావొద్దు అని వాటికి ఆకర్షితులు అయి జీవితాలు నాశనం చేసుకోవొద్దు అని చెప్పారు. అంతేకాకుండా విద్యార్థులు చదువు పై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను పెట్టుకుని జీవితం లో ఉన్నత స్థానానికి ఎదగాలని సూచించారు. ఎటువంటి చెడు అలవాట్లు లేకుండా తమ తల్లీ తండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని తెలియచేసారు. కాలనీ, గ్రామంలో ఎవరైనా గంజాయి అమ్మినా, పీల్చిన తమ దృష్టికి తేవాలని, గంజాయి మహమ్మారి నిర్మూలనలో అందరు తమ వంతుగా కృషిచేయాలని కోరారు. అవగాహనా కార్యక్రమంలో 400 మంది కళాశాల విద్యార్థులు, కళాశాల లెక్చరర్స్ పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ సంబరాల్లో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..



ఖమ్మం/ తల్లాడ జూలై 18 (అక్షరంన్యూస్)

ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి గ్రామం నుంచి పోన్నెకల్లు గ్రామంలోని రైతు వేదిక వరకు రైతు రుణమాఫీ సందర్భంగా నిర్వహించిన ట్రాక్టర్ ర్యాలీలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయలనాగేశ్వరరావు పాల్గొన్నారు,వీడియో కాన్ఫరెన్స్ కి హాజరై,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రెవెన్యూ శాఖ మంత్రి పోంగులేటి శ్రీనివాస రెడ్డి ల వారి చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు, టపాసులు కాల్చి ఘనంగా సంబరాలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ది రైతు పక్షపాత ప్రభుత్వమని,రైతుల కళ్లల్లో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రూ.2 లక్షల రుణమాఫీ చేయడం పై హార్షం వ్యక్తం చేశారు..రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఏక కాలంలో రెండు లక్షల రూపాయలు రైతు రుణామాఫి కి కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకుందన్నారు..

## గంజాయి, మత్తుపదార్థాలను తరమి కొట్టడంలో ప్రతి విద్యార్థులు భాగస్వామ్యం కావాలి....!

- దైర్యంగా మహిళలు,యువతులు ముందుకు వస్తేనే వేధింపుల నుండి బయటపడగలరు.
- వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి.



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జులై – 18 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్. ఆదేశాల మేరకు వేములవాడ పట్టణ పరిధిలోని స్థానిక ఫంక్షన్ హాల్ లో మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే పరిణామాల పై అవగాహన చేయడంతో పాటు, మహిళ రక్షణ, చట్టాలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించి సే నో టు డ్రగ్స్ కి సంబంధించిన పోస్టర్స్ ని ఆవిష్కరించిన వేములవాడ ఏఎస్పీ అన్నారు.

ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ.... యవత విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా మంచిగా చదువుకొని ఉన్నత లక్షలను సాధించాలన్నారు. మత్తు పదార్థాలకు మానసిసంగా బానిస కావడం ద్వారా అనుకోకుండా నేరాలు చేసే అవకాశం ఉంటుందని, యువత విద్యార్థులు గంజాయి, మత్తు పదార్థాలను తరిమికొట్టడంలో భాగస్వామ్యం కావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. డ్రగ్స్, మత్తు పదార్థాలు, గంజాయి గురించిన సమాచారం తెలిస్తే స్థానిక పోలీసులకు గాని, టాస్క్ఫోర్స్ ఇన్స్పెక్టర్ 87126 56392 లేదా డయల్ -100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని అన్నారు. మాధకద్రవ్యాల నిర్మూలానే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని అందులో భాగంగా జిల్లాలోవిద్యార్థులు,ఉపాధ్యాయుల భాగస్వామ్యం తో యాంటీ డ్రగ్ క్లబ్స్ ఏర్పటు చేసి జిల్లాలోని అన్ని పాఠశాలలో, కళాశాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

మహిళలు,విద్యార్థినులు వేధింపుల నుండి బయట పడేందుకు దైర్యంగా ముందుకు వెళ్ళడమే మార్గామని,విద్యార్థినిలు పోకిరీల పట్ల జాగ్రత్తగా ఉండాలని, వేదింపులకు సంబందించి ఏదైనా చిన్న సంఘటన జరిగిన వెంటనే ఇంట్లో తల్లిదండ్రులకు గానీ, టీచర్స్ కు గానీ తెలియజేయాలని, ఎవరైనా తమ పట్ల చిన్న తప్పు చేసేందుకు ప్రయత్నిస్తున్న ముందుగానే గుర్తించి అలాంటి వారిని దూరంగా ఉంచాలన్నారు.జిల్లాలో మహిళలు, బాలికలపై జరుగుతున్న నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు ఏర్పాటు చేసిన షీ టీమ్ విద్యా సంస్థలు, బస్టాండ్ లు, మహిళలు పని చేసే ప్రాంతాల్లో, బహిరంగ ప్రదేశాల్లో మఫ్టీలో డ్రెస్ లలో నిరంతరం పోకిరీలపై నిఘా ఉంచుతూ మహిళా చట్టాలపై వివిధ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఎవరైనా వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు,పని చేసే ప్రదేశాల్లో అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100, జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 కు పిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యాలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు.

ఈ కార్యక్రమంలో నార్కోటిక్ డిఎస్పీ ఉపేందర్, సి.ఐ వీరప్రసాద్, ప్రిన్సిపాల్ వేణు గోపాల్,ఎస్ ఐ అంజయ్య, షీ టీం ఏ. ఎస్.ఐ ప్రమీల,షీ టీమ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతుల కళ్లలో ఆనందాన్ని చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం....!

- అన్నదాతల పై ఆర్థిక భారం తొలగించేందుకు రుణమాఫీ అమలు చేస్తున్నాము.
- నిజామాబాద్ కార్యక్రమం లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.
- హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జులై – 18 (అక్షరం న్యూస్):

రైతుల కళ్లలో ఆనందం చూడడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకి రెండు లక్షల రుణమాఫీ చేస్తున్న సందర్భంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడారు.

జిల్లాలోని 23వేల పై చిలుకు రైతులకు దాదాపు రూ. 137 కోట్లు మాఫీ కానున్నాయని వెల్లడించారు. ఇతర రాష్ట్రాలకు తెలంగాణ ఒక మోడల్ కాబోతుందని పేర్కొన్నారు. వ్యవసాయ భూమి ఉండి, పట్టాదారు పాసు పుస్తకం ఉన్న రైతు బ్యాంక్ లో రుణం తీసుకుంటే కచ్చితంగా రుణ మాఫీ వర్తిస్తుందని స్పష్టం చేశారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు.

రైతులకు సాగులో నూతన పద్ధతులు, యంత్ర పరికరాలు వివిధ అంశాల్లో సలహాలు, సూచనలు అందించేందుకు రైతు వేదికల్లో రైతు నేస్తం పేరిట కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. సకాలంలో ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. ఇక్కడ ఆర్డీవో రాజేశ్వర్, డీఏఓ భాస్కర్, మండల వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాట ఇచ్చాం... రైతుల కళ్ళల్లో ఆనందాన్ని నింపాం....!

- రైతుల సంబరాల్లో.. ప్రభుత్వ విప్ప వేములవాడ ఎమ్మెల్యే ఆది ఆనందం.
- ఇప్పటికైనా మీరు కళ్ళు తెరిచి రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించండి..
- అర్హులైన ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ చేసి తీరుతాం..



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జులై – 18 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకి రెండు లక్షల రుణమాఫీ చేస్తున్న సందర్భంగా రైతు సంబరాల్లో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్,జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ రైతు వేదిక వద్దకు వెళ్లారు..దేశ చరిత్రలో భారతదేశంలో ఇతర రాష్ట్రాలకు తెలంగాణ ఒక మోడల్ కాబోతుంది..

రైతులకు రుణమాఫీ చేసి సుమారు 7000 కోట్లు 1,00,000 లోపు రుణం తీసుకున్న రైతులకు 11.50 లక్షల పైచీలకు,సిరిసిల్ల జిల్లా పరిధిలో 23వేల మంది, వేములవాడ నియోజకవర్గ పరిధిలో 11 వేల పై చిలుకు మంది రైతులకు మాఫీ చేయడం జరుగుతుంది..

పాస్ పుస్తకం విడుదల కాబోతోంది రైతులకు మళ్ళీ రుణాలు తీసుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అవకాశం కల్పిస్తుంది...ఆనాడు వరంగల్ లో రైతు డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి తుక్కగుడా మహాసభలో సోనియా గాంధీ ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ హామీ మేరకు రుణమాఫీ చేయడం జరుగుతుంది..ఇచ్చిన మాట కట్టుబడి రాష్ట్రంలో ఒక పండుగ వాతావరణం లో రుణమాఫీ చేయడం జరుగుతుంది..బీఆర్ఎస్ ప్రభుత్వం ధనిక రాష్ట్రంలో అధికారం చేపట్టి రాష్ట్రంలో ఏడు లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టింది..

˘తంలో రెండు సార్లు లక్షలు రుణమాఫీ వారు చేసింది కేవలం 21 వేల కోట్లు మాత్రమే

కష్టకాలంలో ఉండి కూడా రైతులకు ఇచ్చి మాట తప్పకుండా ఎంత కష్టమైనా మా ముఖ్యమంత్రి అన్నట్లు రైతు రుణమాఫీ చేయడానికి ఎక్కడ నిద్రలేని రాత్రులు గడుపుతూ పైసా పైసా కూడబెట్టుతూ దుబారా ఖర్చులు తగ్గిస్తూ రైతులకు రుణమాఫీ చేసి తీరుతున్నాం..

ఇప్పటిదాకా దేశంలో గుజరాత్ మోడల్ గుజరాత్ మోడల్ అని అన్నారు నేటి నుంచి తెలంగాణ మోడల్ కాబోతోంది..హరీష్ రావు గతంలో మాట్లాడుతూ అసలు రుణమాఫీ తెలంగాణలో సాధ్యం కాదని అన్నారు.. అసలు డబ్బే లేదు రైతులకు రుణమాఫీ చేస్తే నా ఎమ్మెల్యే పదవి రాజీనామా చేస్తా తిరిగి మళ్ళీ ఎమ్మెల్యేగా కూడా పోటీ చేయనని అన్నారు..

హరీష్ రావుకు సవాల్ విసిరా మీరు మానసికంగా సిద్ధంగా ఉండండి స్పీకర్ ఫార్మాట్లో రాజీనామా లెటర్ సిద్ధంగా ఉంచుకోమని చెప్ప..మళ్లీ చెప్తున్నా స్పీకర్ ఫార్మాట్లో రాజీనామాలు సిద్ధంగా ఉంచుకోండి.. మీరన్న మాటకు కట్టుబడి ఉండండి..

రుణమాఫీ చేస్తున్నమంటే ఎన్నో అవాకులు చివాకులు ఎన్ని అవహేళన నడుమ ప్రభుత్వం ఇచ్చిన మాట కట్టుబడి రైతులకు రుణమాఫీ చేస్తుంది..గతంలో రైతుబంధు పేరిట గుట్టలకు చెట్లకు వాగులకు వంకలకు అనర్హులకు రైతుబంధును కట్టబెట్టింది..

నేడు రైతుబంధును రైతు భరోసాగా మార్చి నిజమైన రైతులకు రైతు భరోసా అందజేస్తున్నాము..

ఓవైపు బిఆర్ఎస్ మరో బీజేపీ సన్నాయి నొక్కులు నొక్కుతున్న ఇంత నిబద్ధతతో రైతులకు రుణమాఫీ చేస్తే అక్కడక్కడ హరీష్ రావు కేటీఆర్ కిషన్ రెడ్డి బండి సంజయ్ రాష్ట్ర ప్రభుత్వంపై లేని పని విమర్శలు చేస్తున్నారు.









## పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తం..

**రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు**

**రోగాల బారిన పడుతున్న గ్రామస్తులు**

హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 18(అక్షరం న్యూస్):

భీమదేవరపల్లి మండలం మాణిక్య పూర్ గ్రామపంచాయతీ పరిధిలో పారిశుద్ధ్యం పడకేసింది. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక అస్తవ్యస్తంగా తయారైంది. అసలే వర్షాకాలం, దోమలు అధికం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అయినా సంబంధిత శాఖ అధికారులు గ్రామంలో దోమల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామంలోని ప్రధాన రహదారిలో వర్షం నీరు ఎక్కువగా నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని, కనీసం డ్రైనేజీలో పెరిగిన గడ్డిని తొలగించడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పారిశుద్ధ్య కార్మికులు మురుగు నీటి కాలువలు పూడిక తీయడం లేదని, చీపురు కట్టలతో శుభ్రం చేసినట్లు ఫోటోలు తీసి ఆన్లైన్లో అప్లోడ్ చేసి వెళ్తున్నారే తప్ప, గ్రామంలో వీధులు, డ్రైనేజీ కాలువలు శుభ్రం చేయడం లేదని ప్రజలు వాపోతున్నారు.గ్రామంలో ఎక్కడ చూసినా చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు దర్శనమిస్తున్నాయి. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ఎక్కువగా వచ్చే ప్రమాదం ఉండడంతో, కాలువల్లో మురుగునీరు నిల్వ ఉండడం చేత, సీజనల్ వ్యాధులు విష జ్వరాలు, మలేరియా, డెంగ్యూ త్వరగా వ్యాపించే ప్రమాదం ఉందని గ్రామంలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై మాణిక్యపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనాథ్ ను వివరణ కోరగా పారిశుద్ధ్య సిబ్బంది కొరత ఎక్కువగా ఉందని, ఒకరిద్దరితో గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టలేకపోతున్నట్లు తెలిపారు.

## నర్సాపూర్ లో ఘనంగా రైతు రుణమాఫీ సంబరాలు...

మెదక్, బ్యూరో, నర్సాపూర్, జులై, 18( అక్షరం న్యూస్ ):

మెదక్ జిల్లా నర్సాపూర్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో క్యాంప్ కార్యాలయం నుండి నర్సాపూర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు మాట ఇచ్చిన ప్రకారం రుణమాఫీ ప్రక్రియ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షాన నిలబడుతుందని హర్షం వ్యక్తం చేస్తూ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టి పి సి సి రాష్ట్ర నాయకులు సోమన్న గారి రవీందర్ రెడ్డి సుహాసిని రెడ్డి కర్ణాకర్ రెడ్డి మెదక్ జిల్లా మహిళా అధ్యక్షురాలు సుజాత మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా మాజీ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్ సురేందర్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్ నాయకులు హబీబ్ ఖాన్ అజ్మత్ అలీ గొర్రె వెంకట్ రెడ్డి దావూద్ శ్రీనివాస్ రెడ్డి మణిదీప్ అజీస్ కాంగ్రెస్ పార్టీ



నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ మొదటి విడతలో ఒక లక్ష రూపాయలు ఖాతాలో జమ




హైదరాబాద్,జూలై18 అక్షరం న్యూస్)

గురువారం రైతు రుణమాఫీ-2024 నిధుల విడుదల కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఏ.రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతుల తో సంబురాలు జరుపుకుంటూ భేటీ అయ్యారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట మండలం, అలియాబాదు గ్రామంలోని మార్కెట్ కమిటీలో గల రైతు వేదిక నుండి కలెక్టర్ గౌతమ్ పాల్గొన్నారు .అనంతరం కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఆలియాబాదు రైతులందరికీ నమస్కారములు, రైతు రుణమాఫీ అనేది రైతులకు పండగ లాంటిదని ,రైతులకు రుణ భారాన్ని తగ్గించడానికి ప్రభుత్వం గొప్పనిర్ణయం తీసుకుందని అన్నారు. మొదటి విడతలో ఒక లక్ష రూపాయలు రుణమాఫీ రైతు ఖాతాలో జమ అవుతుందని అన్నారు. మీ రుణం జీరో అవుతుందనీ అన్నారు. రైతులు రుణమాఫీ కాలేదని అధైర్య పడవద్దు అని రెండో విడత, మూడో విడత లో రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. వర్షాలు కురుస్తున్నందున వ్యవసాయం చేసే రైతులు రుణాల కోసం రెన్యువల్ చేసుకోవాలన్నారు. రైతులకు ఏమన్నా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవడానికి జిల్లా వ్యవసాయ , మండల వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. అనంతరం వన మహోత్సవం లో భాగంగా శామీర్ పేట మండలం,అలియాబాద్ లోని మార్కెట్ కమిటీ ఆవరణలో జిల్లా కలెక్టర్ గౌతమ్ మొక్కను నాటడం జరిగింది ఈ కార్యక్రమంలో షామీర్పేట్ మండల ప్రత్యేక అధికారి సైదులు, జిల్లా వ్యవసాయ అధికారి రేఖ మేరీ,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ వెమానిక దళంతో గీతం అవగాహన అర్హులైన విద్యార్థులకు రాయితీ పైసీట్లు - పరిశోధనల్లో గీతమ్ కు చేయూత...



హైదరాబాద్,జూలై18 అక్షరం న్యూస్)

భారతీయ వైమానిక దళం (ఇండియన్ ఎయిర్ ఫోర్స్- ఐఏఎఫ్) లో పనిచేసే వారి పిల్లల విద్యకు మద్దతుగా గురువారం నాడు భారత వాయుసేనతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. ఐదేళ్ల పాటు అమలులో ఉండే ఈ ఒప్పందం ప్రకారం, అర్హులైన విద్యార్థుల విద్యకు వివిధ రాయితీలను గీతం కల్పించడంతో పాటు గీతం చేపట్టే పరిశోధనలకు ఐఏఎఫ్ సహాయ సహకారాలను అందించనుంది.ఈ ఒప్పందం ప్రకారం, భారత వైమానిక దళ సిబ్బంది యొక్క వితంతువులు / పిల్లల కోసం నీట్ యూజ్ ద్వారా ప్రవేశాలతో ఒక మెడికల్ (ఎంబీబీఎస్) సీటు కేటాయిస్తోంది. దీనికి అదనంగా, బీటెక్ ప్రోగ్రామ్ లో అర్హత ఉన్న విద్యార్థులకు ఎనిమిది ఇంజనీరింగ్ సీట్లు కేటాయించి, ప్రతిభ ఆధారంగా 50 శాతం వరకు ట్యూషన్ ఫీజులో రాయితీ కల్పిస్తున్నారు.పైన పేర్కొన్న రాయితీలతో పాటు, ఐఎఎఫ్ సిబ్బంది యొక్క వితంతువులు /పిల్లల కోసం కోర్ ఇంజనీరింగ్ బ్రాంచీలలో 20 సీట్లలో ప్రాధాన్యతా ప్రవేశాలను విశ్వవిద్యాలయ యాజమాన్యం పరిగణనలోకి తీసుకోనుంది.ఇవేగాక, గీతమ్ లో అందుబాటులో ఉన్న ఉపకార వేతనాల (స్కాలర్ షిప్) కోసం కూడా వారు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తున్నారు. ఈ అవగాహనా ఒప్పందంపై ఎయిర్ వెస్ట్ మార్షల్ రాజీవ్ శర్మ, గీతం హైదరాబాద్ అదనపు ఉప కులపతి.ప్రొఫెసర్ డీ.ఎస్.రావు సంతకాలు చేయగా, ఎయిర్ కమొడోర్ పంకజ్ జైన్, గ్రూప్ కెప్టెన్ (ఎడ్యుకేషన్) రచనా జోషి, గీతం కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ సీ.ఆర్. శాస్త్రాలు సాక్షులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా రాజీవ్ శర్మ మాట్లాడుతూ, గీతం విశ్వవిద్యాలయం అంతర్ నిభాగ, పరిశోధన-ఆధారితవిద్యా వాతావరణాన్ని ప్రోత్సహిస్తోందని ప్రశంసించడమే గాక, ఈ భాగస్వామ్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. భారతీయ వాయుసేనలో చేరడాన్ని విద్యార్థులు ఒక కెరీర్ ఎంపికగా పరిగణించాలని సూచించారు.సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ సీహెచ్. అఖిలేష్ వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది. దాదాపు 25 నుంది అధికారులతో కూడిన ఐఏఎఫ్ బృందం, సలువురు అధ్యాపకులు, విద్యార్థులు ఈ అవగాహన. ఒప్పందంపై సంతకం చేసే కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

## ఆల్ఫోర్స్ లో హౌజ్ పోలింగ్



హైదరాబాద్,జూలై18 అక్షరం న్యూస్)

హుజురాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం హౌజ్ పోలింగ్ నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాలలో తరగతి గదులను వివిధ హౌజ్ లుగా విభజించారు. ఎన్నికల్లో పోటీ చేసిన విద్యార్థులకు కేటాయించిన గుర్తుల గురించి హౌజ్ లకు వెళ్లి ప్రచారం చేశారు. కార్యక్రమానికి ముఖ్యతిథిగా హాజరైన అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్ చైర్మన్ వి నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజల ప్రగతికి ఎన్నికలే కీలకమని, దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు విద్యార్థుల కృషి ఎంతగానో అవసరం అన్నారు. విద్యార్థుల్లో భారతీయ ఎన్నికల విధానం గురించి అవగాహన కల్పించడం సంతోషంగా ఉందన్నారు. వారిలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం, ఓటు హక్కు ప్రాధాన్యం గురించి పిల్లలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ళు తో జాగ్రత్త

### బ్యాంకు లోగో తో నకిలీ వాట్సాప్ తో మోసం




హైదరాబాద్,జూలై18 అక్షరం న్యూస్)

చింతలపాలెం ఎస్సై సైదిరెడ్డి ఒక అతి ముఖ్యమైన సూచన... ఈ సందేశాన్ని మీ గ్రామంలో, మీ బంధువులలో మరియు మీకు సంబంధించిన అన్ని వాట్సాప్ గ్రూపులలో షేర్ చేసి ప్రజలు ఎవరు సైబర్ నేరాల బారినపడి డబ్బు పోగొట్టుకోకుండా మీ వంతు సహకారాన్ని అందించాలి

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రుణమాఫీ కార్యక్రమ నేపథ్యంలో, ఇదే అదనుగా కొందరు సైబర్ నేరస్థులు వివిధ బ్యాంకుల పేరుతో, వాట్సాప్ ప్రొఫైల్ ఫోటోలో బ్యాంకు గుర్తు (లోగో), పేరు మరియు బ్యాంకు అధికారుల ఫోటోతో తప్పుడు/నకిలీ వాట్సఅప్ అకౌంట్ ని సృష్టించి అట్టి వాట్సాప్ లో బ్లూ కలర్ లో కొన్ని మోసపూరితమైన లింకులు మరియు %ూూఖ టఅశ్రీవం% పంపిస్తున్నారు. ఇలాంటి వాటిని ఎవరైనా టచ్ చేసిన లేక డౌన్లోడ్ చేసుకున్న వారి వాట్సాప్ నేరస్తుల కంట్రోల్ కీ వెళ్లి పోతుంది, అంతే కాకుండా మన కాంటాక్ట్స్ లో వున్న ప్రతి ఒక్కరికి మనం పంపినట్లే తప్పుడు మెసేజ్ వెళ్ళున్నది. తద్వారా మీకు తెలిసిన వాళ్ల నుండి మీ పేరుతో డబ్బులు పంపించమని వాట్సప్ ద్వారా కోరుతున్నారు మీరు అలా గుర్తు తెలియని బ్లూ కలర్ లింకులను గాని లేదా ఏపికే ఫైలను కానీ డౌన్లోడ్ చేసుకుంటే, సైబర్ నేరస్థులు మీ %+శీశీస్త్రశ్రీవ ూఖఎ /ూష్ట్రశీఅవ ూఖఎ% మరియు %ఖూ×% ద్వారా మీకు తెలియకుండానే డబ్బులు దోచేసే ప్రమాదం ఉంది. ప్రజలలో బలంగా ఏ ఏ విషయం అయితే చర్చలో ఉంటుందో దాన్ని ఆధారంగా చేసుకుని మోసపూరిత ఉద్దేశంతో తప్పుడు లింకులు ఏపీకే ఫైల్స్ ని మీకు బ్యాంకులు లేదా అధికారుల పేరుతో వాట్సప్ ప్రొఫైల్ ఫోటోలు పెట్టుకుని మోసపూరిత మెసేజ్లు పంపుతారు కాబట్టి వాటిని ఎట్టి పరిస్థితుల్లో ఎవరు కూడా తొందరపడి క్లిక్ చేయడం గానీ డౌన్లోడ్ చేయడం గానీ చేయకూడదని పోలీసుల విజ్ఞప్తి. అటువంటి మెసేజ్లు వచ్చినప్పుడు మీ ఇంట్లో ఎవరైనా చదువుకున్న వారికి చూపించగలరు లేదా వెంటనే వాటిని డిలీట్ చేయగలరు. లేనియెడల మీరు సైబర్ నేరాల బారిన పడి మీ కష్టార్జితమైన డబ్బులు పోగొట్టుకునే ప్రమాదం ఉంది

కాబట్టి అందరికి మనవి చేసేది ఏమంటే ఏదయినా %ఖజూఎ టఅశ్రీవం% వస్తే మీరు ఎట్టి పరిస్థితిలో ఓపెన్ చెయ్యకూడదు. ఒకవేళ ఏదైనా కారణం వల్ల మీ వాట్సాప్ అకౌంట్ పనిచేయకుంటే వెంటనే వాట్సాప్ అప్లికేషన్ ని డిలీట్ చేసి మళ్ళీ కొత్తగా డౌన్లోడ్ చేసుకొని ఆక్టివేట్ చేసుకోవాలి. అటు విషయము వాట్సాప్ లో గల రిపోర్ట్ ఆప్షన్ సహాయంతో వెంటనే వాట్సాప్ కంపెనీకి రిపోర్ట్ చెయ్యండి.

ఎవరైనా ఏదయినా, ఆన్లైన్ మోసానికి లేదా సైబర్ నేరానికి గురి అయితే ఎప్పుడైనా వెంటనే ఎలాంటి ఆలస్యం చెయ్యకుండా 1930 కీ కాల్ చెయ్యండి లేదా % షషష.ఎఎవతీఎతీఅఎవ.స్త్రశీఇ.ఱఅ% లో రిపోర్ట్ చెయ్యండి. మీరు నేరం జరిగిన తరువాత ఎంత త్వరగా పై నెంబర్ కి కాల్ చేసి రిపోర్టు చేస్తే అంత త్వరగా మీ యొక్క డబ్బును సైబర్ చేతిలో పడకుండా కాపాడే అవకాశం ఉంటుందన్నారు

## డ్రగ్స్, గంజాయికి అలవాటు పడి యువత జీవితాలను బలి చేసుకోవద్దు..



హైదరాబాద్,జూలై18 అక్షరం న్యూస్)

మత్తు పదార్థాల నిర్మూలనలో యువత భాగస్వామ్యం కావాలి

చింతలపాలెం మండల ఎస్సై సైదిరెడ్డి

డ్రగ్స్ గంజాయి తదితర మత్తుపదార్థలకు యువత అలవాటు పడి తమ జీవితాలను బలి చేసుకోవద్దని ఎస్సై సైదిరెడ్డి సూచించారు. జిల్లాఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు డ్రగ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమం గురువారం జడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సైదిరెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాల నిర్మూలనలో యువత భాగస్వామి కావాలని కోరారు. విద్యార్థులందరూ కూడా డ్రగ్స్, గంజాయి తదితర ఆరోగ్యానికి హానికరమైన పదార్థాల గురించి తెలుసుకొని వాటికి దూరంగా ఉండాలని కోరారు. చదువుకున్న విద్యార్థులు అందరూ తాము డ్రగ్స్ కు దూరంగా ఉండటమే కాకుండా సమాజంలోని తమ కుటుంబంలోని మిగతా వారందరిని, స్నేహితులను కూడా మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేస్తున్నాం అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్సై సైదిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## జగిత్యాల జిల్లా నృత్య కళాకారుల సమావేశం.. నూతన కమిటీకి సన్మానం



హైదరాబాద్,జూలై18 అక్షరం న్యూస్)

జగిత్యాల జిల్లా కేంద్రంలోని వాసవి గార్డెన్ లో గురువారం రోజున జగిత్యాల జిల్లా నృత్య కళాకారుల సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నికైన సందర్భంగా.. జిల్లా కమిటీ కార్యవర్గ సమావేశం జరిగింది. ఇందులో భాగంగా డ్యాన్స్ మాస్టర్లు మరియు డ్యాన్సర్లు నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ గౌరవంగా సన్మానించుకోవడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మచ్చ రవి (సాయి డిజిటల్) పాల్గొని నృత్య కళాకారుల గురించి ప్రసంగిస్తూ పలు సలహాలు సూచనలు ఇచ్చారు. జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. సంఘం వల్ల కలిగే ఉపయోగాలు,పొందే లాభాల గురించి వివరించారు. కళాకారుల అభిప్రాయాలు మరియు సంఘం అభివృద్ధి గురించి పలు అంశాలపై సభ్యులు చర్చించుకున్నారు, అలాగే కొత్తగా యూనియన్ లో చేరిన వారికి సభ్యత్వాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా నృత్య కళాకారుల సంక్షేమ సంఘం..గౌరవ సలహదారులు యం.డి చాంద్ పాషా,

లీగల్ అడ్వైజర్ బత్తిని ఇంద్రకరణ్, జిల్లా అధ్యక్షుడు బదెనపల్లి నరేష్, ఉపాధ్యక్షులు ఆరెల్లి బాలు, ప్రధాన కార్యదర్శి, మల్యాల సతీష్ కుమార్, సంయుక్త కార్యదర్శి, జాల నాగరాజు, కోశాధికారి కొమరెల్లి చిరంజీవి, కార్యవర్గ సభ్యులు నంచర్ల సంజీవ్, బత్తుల శ్రీకాంత్, మరియు డ్యాన్స్ మాస్టర్లు డ్యాన్సర్ లు తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ రైతన్నలకు వరం

- ముల్కనూర్ లో రైతు రుణమాఫీ సంబరాలు
- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చిట్టెంపెల్లి ఐలయ్య



హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 18(అక్షరం న్యూస్):

దశాబ్ద కాలం తర్వాత రైతు ముఖాల్లో సంబరాలు చూస్తున్నామని, కష్టాల్లో ఉన్న రైతును రుణ విముక్తిని కలిగించడం, రైతన్నలకు వరమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టెంపెల్లి ఐలయ్య అన్నారు. గురువారం మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతన్నలతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం బాణాసంచా పేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్టెంపెల్లి ఐలయ్య మాట్లాడుతూ దశాబ్దకాల నిరీక్షణ అనంతరం రైతు రుణమాఫీ చేయడం కాంగ్రెస్ పార్టీ సాహసోపేతమైన నిర్ణయం అని పేర్కొన్నారు. పేద బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందన్నారు.త్వరలోనే రైతు భరోసా సైతం రైతుల ఖాతాలో జమ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం ముల్కనూర్ రైతు వేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ను వీక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి ఎం డి అఫ్జల్ పాషా, ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ నాగరాజు,కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్ గుప్త, బొజ్జపూరి అశోక్ ముఖర్జీ, ఊసకోయిల ప్రకాష్, కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, మాడుగుల కొమరయ్య, నారగోని నరేందర్, గుడికందుల రాజు, పచ్చునూరి కరుణాకర్, మహేష్, సదానందం, శంకర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## దేశానికే ఆదర్శంగా రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమం..

- రేవంత్ రెడ్డి రైతు బాంధవుడు..
- భట్టి విక్రమార్క దమ్ము ధైర్యంతోాటు మనసున్న ఆర్థిక శాఖ మంత్రి...
- రైతుల విషయంలో రాజీలు ఉండవు, రాజకీయాలు ఉండవు..
- కాంగ్రెస్ నేత బీపీ నాయక్
- రాష్ట్ర వ్యాప్తంగా రైతుల ముఖాల్లో వెల్లువిరిసిన ఆనందం..



ఖమ్మం/ వైరా జూలై 18 (అక్షరంన్యూస్)

బోనకల్: స్థానిక మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఏకకాలంలో రైతు రుణమాఫీ నిధులు విడుదల కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి యువనేత బీపీ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ ఆనాడు వరంగల్ రైతు సంఘర్షణ సభ సాక్షిగా విపక్ష నేత రాహుల్ గాంధీ "రైతులు తమ కడుపు ఎండబెట్టుకొని మన కడుపు నింపే రైతుల పక్షాన కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇవ్వకుండా అడ్డదిడ్డమైన నల్ల చట్టాలను తయారు చేసి రైతులను నష్టాలను కలిగిస్తూ ఆత్మహత్యలకు గురి చేసిందని. రాష్ట్రంలో కూడా కేసీఆర్ రుణమాఫీ సాధ్యం కాని పని అని అలాంటి ఆలోచనలు ఉంటే మానుకోవాలని రైతులను అవహేళన సందర్భాలు ఉన్నాయని అన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని రాహుల్ గాంధీ మాట ఇచ్చారు.

ఇచ్చిన మాటను నెరవేర్చే విధంగా కష్టకాలంలోనూ ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల్లోనే లక్షలాది రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడం చారిత్రాత్మక ఘటన అని, చరిత్రలో గొప్పగా లిఖించబడ్డ రోజులి అని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరియు సహచర మంత్రివర్గ మరియు బ్యాంకర్లు అధికారుల సమన్వయంతో రుణమాఫీ చేయడం రాష్ట్ర అభివృద్ధికి శుభసూచకమని అన్నారు. రుణమాఫీ గురించి ఊరువాడ రైతులందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని. పండించిన పంట ఇంటికొచ్చినంత ఆనందంగా ఉందని పలువురు ఆనంద భాష్పాలు చూపించారని అన్నారు.రైతులకు భరోసా కలిగిస్తూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం భారీ స్థాయి లో రుణమాఫీ చేసి దేశానికి ఆదర్శంగా నిలిచిందనిలి కొనియాడారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో కాంగ్రెస్ పార్టీ తమ పరంపర కొనసాగిస్తున్నారని, ప్రజలు, రైతుల మద్దతు వారి ఆశీస్సులు ఈ ప్రభుత్వాన్ని ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని ముఖ్య నాయకులు, రైతులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో రైతులకు రెండు లక్షల రుణమాపీ చారిత్రాత్మకం... ఓయూ జేఏసీ చైర్మన్ తిరుపతి

హైదరాబాద్,జూలై18 అక్షరం న్యూస్)

రాహుల్ గాంధీ మాట ఇచ్చారు..కాగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేర్చారనీ ఓయూ జేఏసీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొత్తపల్లి తిరుపతి అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ లో కొత్తపల్లి తిరుపతి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. అంతేకాకుండా రాహుల్ గాందీ, సోనియాగాంధీ, రేవంత్ రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క ఫొటోలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కొత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం రైతుల రుణమాఫీ ఈ రోజు మొదలుపెట్టిందని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో రైతుల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా రైతు సంఘర్షణ సభ వేదికగా వరంగల్ డిక్లరేషన్ లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, రేవంత్ రెడ్డి తుక్కుగూడలో ప్రకటించినట్లు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.2 లక్షల వరకు రైతు రుణాలను మాఫీ చేస్తాం అని ఇచ్చిన మాటను నేడు కాంగ్రెస్ ప్రభుత్వం నిజం చేసి చూపించిందని తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో దేశ చరిత్రలోనే ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలువబోయే మహత్తర కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వం ఈ రోజు శ్రీకారం చుట్టిందన్నారు.

# అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ అందేలా కట్టుదిట్టమైన చర్యలు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ఫిర్యాదుల నమోదుకు 18005995459 టోల్ ఫ్రీ నెంబర్ తో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు
- 12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు తీసుకున్న రుణాలు, రెన్యువల్స్ మాఫీ
- ప్రతి కుటుంబం ప్రామాణికంగా 2 లక్షల వరకు రుణమాఫీ వర్తింపు
- లిరైతు రుణమాఫీపై బ్యాంకర్లు, సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి జూలై -18 అక్షరం న్యూస్‌బీ

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ పథకం మన జిల్లాలో అర్హులైన ప్రతి రైతుకు వర్తించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రైతు రుణ మాఫీపై బ్యాంకర్లు, వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ప్రభుత్వం చేపట్టిన రెండు లక్షల రుణమాఫీ పథకాన్ని మన జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేసేందుకు అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు ప్రకారం ప్రతి రైతు కుటుంబానికి 2 రెండు లక్షల వరకు అసలు, వడ్డీ మాఫీ అవుతుందని అన్నారు. రేషన్ కార్డు రైతు రుణమాఫీ పథకం అమలుకు తప్పనిసరి కాదని, రైతు కుటుంబాన్ని గుర్తించేందుకు ఒక ప్రామాణికంగా మాత్రమే రేషన్ కార్డును వినియోగిస్తున్నామని, భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ పథకం అమలు అవుతుందని, ఈ అంశం పట్ల రైతులలో ఉన్న సందేహాలను నివృత్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు రైతులు నూతనంగా తీసుకున్న రుణాలు, రెన్యువల్ చేసుకున్న రుణాలు అసలు, వడ్డీ కలిపి 2 లక్షల రూపాయల వరకు ప్రతి రైతు కుటుంబానికి మాఫీ జరుగుతుందని, రైతు కుటుంబానికి రెండు లక్షల కంటే అధికంగా రుణం ఉన్నట్లయితే కుటుంబంలోని మహిళ పేరు పై రుణాలు నిబంధనల మేరకు ముందుగా మాఫీ అవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు.

రైతు రుణమాఫీ సొమ్ము ప్రభుత్వం జమ చేసిన వెంటనే బ్యాంకులు లోన్ ఖాతా నుంచి సంబంధిత సొమ్మును రైతుల సేవింగ్స్ ఖాతాలోకి బదలాయింపు చేయాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ సహకార సంఘాల బ్యాంకులు, డీసీబీ పూల్ కు వచ్చే రుణ మాఫీ సొమ్ము సంబంధిత రైతులకు చేరేలా వ్యవసాయ విస్తరణ అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు.

### రుణమాఫీ ఫిర్యాదులను టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా నమోదు చేయవచ్చు

రుణమాఫీ పథకంపై రైతులు ఫిర్యాదులను నమోదు చేస్తే 30 రోజులలో పరిష్కరించడం జరుగుతుందని, మన జిల్లాలో ఫిర్యాదుల నమోదు కోసం ప్రత్యేకంగా జిల్లా కలెక్టరేట్ లో టోల్ ఫ్రీ నెంబర్ సైతం ఏర్పాటు చేశామని, రుణమాఫీ పథకంపై రైతులు తమ సందేహాలను 18005995459 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. రుణమాఫీకి సంబంధించి వచ్చే ప్రతి ఫిర్యాదు జాబితా రూపొందించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. రుణమాఫీకి సంబంధించి జారీ చేసిన ఆదేశాలు క్షేత్రస్థాయి సిబ్బందికి తెలియజేసి ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా సజావుగా ప్రక్రియ జరిగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.

జిల్లాలో జరుగుతున్న సాగు పనులపై కలెక్టర్ వ్యవసాయ అధికారులతో సమీక్షించారు. క్రాప్ బుకింగ్ ప్రక్రియపై వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పూర్తిస్థాయిలో బుకింగ్ జరిగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.

నాట్లు వేసేందుకు అవసరమైన మేర ఎరువుల స్టాక్ జిల్లాలో అందుబాటులో ఉందని, మండల స్థాయిలో అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయా లేదా చెక్ చేసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రైతు భీమా పథకం క్రింద సంబంధిత రైతు కుటుంబాలకు పది రోజుల కంటే ఆలస్యం కాకుండా లబ్ధి చేకూరేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రుణమాఫీ టోల్ ఫ్రీ నెంబర్ 18005995459 ను జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్లు జే.అరుణ శ్రీ, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి ప్రారంభించారు.

ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, ఎల్.డి.ఎం.వెంకటేష్, బ్యాంకర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సంబరాలు

- -ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం
- -బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య



రాజన్న సిరిసిల్ల జిల్లా /ఎల్లారెడ్డిపేట్ /అక్షరం న్యూస్ /జులై : 18

రైతులకు ఇచ్చిన మాటను సీఎం రేవంత్ రెడ్డి ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీని చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలను చేసుకుంటున్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బైకు ర్యాలీగా స్థానిక పాత బస్టాండ్ నుండి బొప్పాపూర్ మార్కెట్ కమిటీ ప్రాంగణానికి మరి కాసేపట్లో చేరుకోనున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా నాయకులు వంగ గిరిధర్ రెడ్డి, చేన్ని బాబు,సూడిద రాజేందర్, గుర్రపు రాములు, గుండాడి రాంరెడ్డి, మార్పు సంజీవరెడ్డి,ఏలూరి రాజయ్య, నంది కిషన్, పందిర్ల సుధాకర్ గౌడ్, గంట బుచ్చ గౌడ్,బండారి బాల్రెడ్డి, మెండే శ్రీనివాస్, ఎడ్ల రాజకుమార్, అంతర్పుల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## బాలుడు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే - బాలుడి కుటుంబానికి అండగా ఉంటాం



అక్షరం న్యూస్ : జవహర్ నగర్ :

జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆదర్శ్ నగర్ కాలనీలో గత రెండు రోజుల క్రిందట వీధికుక్కల దాడిలో గాయపడి మృతిచెందిన బాలుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించిన మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ, జవహర్ నగర్ లో వీధి కుక్కల దాడిలో బాలుడు మరణించడం చాలా బాధాకరమని విచారం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని, అంతేకాకుండా ఇటువంటి సంఘటనలు పునరావతం కాకుండా జవహర్ నగర్ లో వీధి కుక్కలను నిర్మూలించే దిశగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించామని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ గత ఆరు నెలల నుంచి జవహర్ నగర్ లో పాలన స్తంభించి, ఎక్కడి అభివృద్ధి అక్కడే ఆగిపోయిందని అన్నారు. జవహర్ నగర్ లోని మేయర్ డిప్యూటీ మేయర్ తో సహా 28 డివిజన్ లోని కార్పొరేటర్లు అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. అదేవిధంగా కార్పొరేషన్ లో ప్రభుత్వ భూములను కబ్జా కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని రెవిన్యూ మున్సిపల్ అధికారులకు సూచించామన్నారు. స్థానిక డివిజన్ కార్పొరేటర్ నిహారిక గౌడ్, మేకల కావ్య, బండకింది ప్రసాద్ గౌడ్, సాదిక్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## గోపన్ పల్లి తాండ ఫ్లైఓవర్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ.

**కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**



శేరిలింగంపల్లి జూలై 18 అక్షరం ప్రతినిధి గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గోపన్ పల్లి తాండ లో రూ. 28.5 కోట్ల అంచనావ్యయం తో నిర్మించిన ఫ్లైఓవర్ పనులను ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ డిప్యూటీ కమీషనర్ రజినీకాంత్ రెడ్డి, ఆర్ అండ్ బీ అధికారులు, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి ఐటీ ప్రాంతాలు, రద్దీ ఉండే ప్రాంతాలలో చుట్టూ ప్రక్కల ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం, ప్రత్యేక దృష్టి పెట్టి అన్ని హంగులతో, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఫ్లై ఓవర్ల నిర్మాణం చేపట్టడం జరిగినది అని అన్నారు. ఈ ఫ్లై ఓవర్ నిర్మాణం వలన గోపన్ పల్లి తాండ, తెల్లాపూర్, నల్లగండ్ల ప్రాంతాల్లోని ప్రజలకు ట్రాఫిక్ చిక్కులు తగ్గనున్నాయని అన్నారు. గోపన్ పల్లి తండా చౌరస్తా వద్ద వై ఆకారం లో ఫ్లై ఓవర్ ను నిర్మించడం జరిగినది అని ,గౌలిదొడ్డి నుండి వన్ వే ట్రాఫిక్ తరహాలో గౌలి దొడ్డి నుండి నల్లగండ్ల వైపు 430 మీటర్లు పొడవు గౌలిదొడ్డి నుండి తెల్లాపూర్ వైపు550 మీటర్ల పొడవు గల మొత్తం 16 నెంబర్స్ స్పాన్స్ తో ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టడం జరిగినది. కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి తెలియచేసారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలో ఇప్పటికే ప్రధాన ట్రాఫిక్ సమస్యలు ఉన్న ప్రదేశాల్లో ఫ్లైఓవర్లు, అండర్ పాసులు నిర్మించి తీవ్రమైన ట్రాఫిక్ సమస్యల నుంచి ప్రజలకు విముక్తి చేయడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో ట్రాఫిక్ సమస్యలు లేకుండా సాఫీగా వెళ్లే విధంగా పలు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రస్తుత ఫ్లైఓవర్ నిర్మాణ పనుల్లో భాగంగా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, భద్రత విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ రజినీకాంత్ రెడ్డి, ఆర్ అండ్ బీ అధికారులు డీఈ సీతారామయ్య , ఏఈ అజయ్ కుమార్, జిహెచ్ఎంసి అధికారులు ఈఈ శ్రీనివాస్, డిఈ స్ట్రీట్ లైట్స్ మల్లికార్జున్, ఏ ఎం ఓ హెచ్ నగేష్ నాయక్, గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి, సీనియర్ నాయకులు శేఖర్, ప్రభాకర్, ప్రకాశ్, శ్రీరాములు, రమేష్,రాజు, నర్సింగ్ నాయక్, నరేష్, స్థానిక నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## మంత్రుల పర్యటనకు విస్తృతంగా ఏర్పాట్లు



.....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

లిలిమంత్రుల పర్యటన నేపథ్యంలో రామగుండం పోలీస్ కమీషనర్ తో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి ప్రతినిధి, జూలై-18 అక్షరం న్యూస్

జిల్లాలోని ఓదెల, కాల్వ శ్రీరాంపూర్ మండలాల్లో శుక్రవారం జరగనున్న మంత్రుల పర్యటనకు విస్తృతంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఓదెల మండలంలోని కొలనూరు, కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెద్దరాతుపల్లి, కాల్వ శ్రీరాంపూర్ గ్రామాలలో మంత్రుల పర్యటన సందర్భంగా చేస్తున్న ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్, డీసీపీ ఎం.చేతనతో కలిసి పరిశీలించారు. ఓదెల - కొలనూరు రోడ్డు మార్గం, ఓదెలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పెద్దరాతుపల్లి గ్రామంలోని ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రదేశం, రెడ్డి గార్డెన్స్ ను కలెక్టర్ పరిశీలించారు. పెద్దపెల్లి జిల్లాలో జూలై 19న శుక్రవారం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు, బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రెవెన్యూ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లతో కూడిన మంత్రుల బృందం పర్యటించనున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏర్పాట్లను పరిశీలించారు.

ఉదయం హెలికాప్టర్ ద్వారా మంత్రుల బృందం పెద్దపల్లి లోని ఓదెల మండలం కొల నూరు గ్రామానికి చేరుకుంటారని, ఓదెల కొలనూరు మధ్య నిర్మించిన రోడ్డును, కొలనురు గ్రామంలో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంత్రుల బృందం ప్రారంభిస్తుందని తెలిపారు. అనంతరం కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని పెద్దరాతుపల్లి గ్రామంలో నిర్మించతల పెట్టిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులకు మంత్రుల బృందం శంకుస్థాపన చేస్తుందని, రెడ్డి గార్డెన్స్ లో ఆయిల్ పామ్ రైతులతో మంత్రుల బృందం భేటి జరుగుతుందని అన్నారు. అనంతరం మంత్రుల బృందం రైతు భరోసా సమావేశానికి హాజరయ్యేందు కు కరీంనగర్ బయలుదేరి వెళతారని పేర్కొన్నారు. జిల్లాలో మంత్రుల బృందం పర్యటన నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు న్యాయం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం**



శేరిలింగంపల్లి జూలై 18 అక్షరం ప్రతినిధి ఆగస్టు 15లోగా రైతు రుణమాఫీ చేస్తామని పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో చెప్పాం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాహుల్ గాంధీ రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చారు. ఇచ్చిన మాటను నెరవేరుస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి కి ప్రజల తరపున సీఎం చిత్రపటానికి కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ నియోజకవర్గ/డివిజన్ అధ్యక్షులు, నాయకులతో కలిసి పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ ప్రక్రియ ప్రారంభం సందర్భంగా సంతోషం వ్యక్త పరుస్తూ శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ నియోజకవర్గ కార్యకర్తలతో కలిసి గురువారం నల్లగండ్ల గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్లు అధికారంలో ఉండి కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.28 వేల కోట్లు కూడా రైతు రుణమాఫీ చేయలేకపోయారని, ఆర్థిక నిపుణులు కూడా రుణమాఫీ కష్టమని చెప్పిన ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయని తెలిసిన ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. వ్యవసాయ విధానంలో తెలంగాణ మోడల్ ను దేశం అనుసరించేలా ఉండాలనేదే సీఎం నినాదం అని సాయంత్రం 4గంటలకు నుండి రూ.లక్ష వరకు ఉన్న రైతురుణాలు రాష్ట్ర ప్రభుత్వం మాఫీ చేస్తుందని అన్నారు. రూ. 7వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లోకి వెళతాయని, నెలాఖరులోగా రూ.లక్షన్నర వరకు ఉన్న రైతు రుణాలు మాఫీ చేస్తుందని, ఆగస్టు లో రూ.2లక్షల వరకు రైతుల రుణమాఫీ చేసి రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేస్తుందని, ప్రతీ రైతును రుణ విముక్తి చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకులు, యువజన, విద్యార్థి, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీసెల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ పథకాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి



... రాఘవపూర్ రైతువేదికలో వీసీ ద్వారా వీక్షించిన అధికారులు, రైతులు

పెద్దపల్లి రూరల్ జులై 18 అక్షరం న్యూస్‌బీ

ముఖ్యమంత్రి చేతుల మీదుగా మొదటి దఫా ఒక లక్ష రూపాయల వరకు పంట రుణమాఫీ పథకము ప్రారంభించబడింది. పెద్దపల్లి మండలం రాఘవాపూర్ రైతు వేదిక నుండి ప్రాథమిక సహకార సంఘం అప్పన్నపేట్ చైర్మన్ చింతపండు సంపత్, మరియు డైరెక్టర్లు పెద్దపల్లి రాఘవాపూర్ అప్పన్నపేట్ పాలితం కొత్తపల్లి రాంపల్లి క్లస్టర్ యూనియన్ బ్యాంక్ మరియు కేడీసీసీ బ్యాంక్ అధికారులు రైతులు మరియు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు. పెద్దపల్లి మండలానికి సంబంధించి మొత్తం 3779 రైతులకు మొదటి దఫాలో రుణమాఫీ జరుగుతుంది. రైతులకు ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తీర్ణాధికారులు మరియు అన్ని బ్యాంకులలో ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ లను సంప్రదించాల్సిందిగా వ్యవసాయ శాఖ అధికారులు కోరారు.

# శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో ఘనంగా వనమహోత్సవ కార్యక్రమం




హైదరాబాద్,జూలై18 అక్షరం న్యూస్)

శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో ఘనంగా వనమహోత్స్వ కార్యక్రమం నిర్వహించారు. గురువారం నాడు నిర్వహించిన వనమహోత్స్వ కార్యక్రమంలో భాగంగా బొల్లారం మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ లోని శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో విద్యార్థులతో పాఠశాల అధ్యాపకులు కలిసి ఈమొక్కలను నాటించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రతిఒక్కరు ఒకొక్క మొక్కను పాఠశాలకు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కొత్వాల్ హరికృష్ణా రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం వెలువడుతున్న కాలుష్యం నుండి మనం విముక్తి పొందడానికి భావి తరాలను దృష్టిలో పెట్టుకొని ప్రతిఒక్కరు మొక్కలు నాటాలని ఆయన సూచించారు. నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి విద్యార్థులకు మొక్కలు ఎలా నాటాలి, వాటి అవశ్యకత ఏంటి మరియు వాటి ఉపయోగాలు ఏంటి అని వాళ్ళకు తెలియచేయడం జరిగింది. అలాగే విద్యార్థుల చేతుల మీదుగా మొక్కలు నాటించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పిల్లల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు.



హైదరాబాద్,జూలై18 అక్షరం న్యూస్)

తెలంగాణ ఉద్యమ కెరటం మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో భారీ కేకును కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు కే ఎల్ ఎన్ రెడ్డి మాట్లాడుతూ జగదీశ్వర్ రెడ్డి మంత్రిగా ఉన్న కాలంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాను వేలకోట్లతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. ఆయన దేవుడి ఆశీస్సులతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోపార్టీ నాయకులు పచ్చిపాల ఉపేందర్, ములకలపల్లి రాంబాబు, అలీ, జడ అంజి,చంద్రమౌళి, కొండారెడ్డి, భాస్కర్ రెడ్డి, పారేపల్లి నరసింహారావు, శ్రీనివాస చారి, లక్క వెంకన్న ,పంగ నరసింహారావు , మెరుగ గురవయ్య, జూలకంటి రామలక్ష్మమ్మ,ఆవుల గురవయ్య, గొబ్బి రాము,రత్న శ్రీ, చంద్రగిరి రాము తురక నరసింహారావు, సోమ పంగు రవి, దగడగోపి , కష్టాల రామకృష్ణ, సిగ సత్యనారాయణ, దుండిగల మల్లేష్, పల్లె సంతోష్ రెడ్డి, రాజు, వేముల వీరాంజి, వినాయకరావు, బాల సైదా, వేముల అఖిల్, తమ్మిశెట్టి జయరాం , కా రింగుల చుక్కయ్య తదితరులు పాల్గొన్నారు

## అమ్మ మాట అంగన్వాడి బడిబాట



ఈరోజు అమ్మ మాట అంగన్వాడి బడిబాటలో కార్యక్రమంలో భాగంగా ఈరోజుహుజూర్నగర్ ఐసిడిఎస్ అంగన్వాడి కేంద్రాలు 3. 5. 7 .10 కేంద్రాల పరిధిలోని అంబేద్కర్ కాలనీ. పీర్ల కొట్టం బజార్ .తిలక్ నగర్ హరిజనవాడ లలో ఇంటింటికి తిరిగి రెండున్నర సంవత్సరం లు నిండిన పిల్లల తల్లులకు అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించే కార్యక్రమాల గురించి వివరించటం జరిగినది ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ సునీత ఆ కుల రజిని రేణుక నాగమణి ఆయా లక్ష్మి పిల్లల బంధువులు పాల్గొన్నారు

## తెలంగాణ రైతులకు ఏం ఉద్ధరించిందని కాంగ్రెస్ ప్రభుత్వం సంబరాలు...



హైదరాబాద్,జూలై18 అక్షరం న్యూస్)

మండలం దొండపాడు గ్రామం మెట్రో ఉదయం ప్రతినిధి:ః రబీ, ఖరీఫ్ సీజన్లలో హామీ ఇచ్చిన రైతు భరోసా మొత్తాన్ని పంపిణీ చేయడంలో విఫలమైనందుకా ,రుణ మాఫీపై ఆంక్షలు విధించి రైతులను మోసం చేసినందుకా..పంట నష్టానికి పరిహారం ఇవ్వకుండా రైతులను ఇబ్బందులకు గురిచేసినందుకా...ఈ రుణమాఫీ డ్రామా రాబోయే 'స్థానిక సంస్థల' ఎన్నికల్లో లబ్ది పొందడానికేనా రబీ, ఖరీఫ్ సీజన్లలో రైతుల రైతుభరోసా, కౌలు రైతులకు రూ.15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు ఎందుకు ఇవ్వలేదు రైతుభరోసా సమావేశాల ముసుగులో జాప్యం చేస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేయడం లేదా- కనీస మద్దతు ధరపై రూ.500 బోనస్ ను బోగస్ స్కీంగా మార్చినందుకా 70 శాతం మంది రైతులకు రుణమాఫీ చెయ్యకుండా వారిని కష్టాల్లోకి నెట్టినందుకా పత్తిపాటి విజయ్ బిజెపి సూర్యాపేట జిల్లా అధికార ప్రతినిధి...

## సేద్యం చేస్తున్న పోడు భూములకు ప్రతి రైతుకు పట్టాలు ఇవ్వాలి




చింతలపాలెం, మేళ్లచెరువు మండలాల్లో పోడు భూములను సేద్యం చేసుకుంటున్నా ప్రతి ఒక్క రైతుకు పట్టాలు ఇవ్వాలి సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు

హైదరాబాద్,జూలై18 అక్షరం న్యూస్)

ఈరోజు చింతలపాలెం ,మేళ్లచెరువు మండలాల నిర్మాణ కౌన్సిల్ సమావేశం జరిగింది ముఖ్యఅతిథిగా.సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు.మాట్లాడుతూ.పార్టీని.ప్రతిష్ట పరుచుకొని ప్రజా సంఘాలను ఏర్పాటు చేసి పేద ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి.చింతలపాలెం, మేళ్లచెరువు లో ఉన్న పోడు భూములకు పట్టాలి ఇవ్వాలి ఈనెల 18 నుంచే పంట రుణమాఫీ తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి కాకుండా ప్రతి ఒక్క రైతుకి రుణమాఫీ అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సృజన మాట్లాడుతూ టిఆర్ఎస్ గత ప్రభుత్వం 10 సంవత్సరాల. పాలనలోఒక తెల్ల రేషన్ కార్డు వికలాంగులు కు వితంతువు పింఛను అందించలేదని దాని ఫలితంగా నేటి ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలను అనేకమంది లబ్ది చేకూరా కుంట నిరాశకు గురవుతున్నారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అందించాలని కోరుకుంటున్నా ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తేల నారాయణరెడ్డి చింతలపాలెం మండల కార్యదర్శి చింతిరాల రవి మేళ్లచెరువు మండల కార్యదర్శి పాపిరెడ్డి జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కోటమ్మ భీమ్ శెట్టి పద్మ శాఖ కార్యదర్శి దొంగల అంకరాజు మేళ్లచెరువు శాఖ కార్యదర్శి ఎలమంద చిత్తలూరు వీరబాబు అబ్దుల్ భాష గోనె అంకయ్య గంగారెడ్డి భద్రారెడ్డి జియాలేద్దీన్ సత్యం రామారావు తాళ్లూరి శ్రీను రామారావు మంగయ్య సైదులు వెంకటరెడ్డి లింగారెడ్డి హైమావతి సాయి దుర్గారావు కృష్ణ రామంజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## దొండపాడు రైతు వేదిక లో ఋణమాఫీ సంబరాలు



హైదరాబాద్,జూలై18 అక్షరం న్యూస్)

తేది 18.07.2024 న మధ్యాహ్నం 4 -00 గంటలకు చింతలపాలెం (మ ) దొండపాడు గ్రామంలో రైతు వేదిక లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్య మంత్రి ఏ.రేవంత్ రెడ్డి చే రుణమాఫీ లాంచనంగా ప్రారంభము జరిగింది మరియు లబ్ధిదారు లతో ముఖాముఖి మాట్లాడారు.ఈ మొదటి విడత లక్ష ఋణ మాఫీ లో చింతలపాలెం మండలం లో 1265 మంది లబ్ది పొందారు.ఇట్టి కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి , తహసీల్దార్- సురేందర్ రెడ్డి ,ఎం పి డి ఓ- పవన్ కుమార్ , అగ్రికల్చర్ ఆఫీసర్ (ప్రోగ్రాం నోడల్ ఆఫీసర్ )- దేవా ప్రసాద్ , ఏ ఈ ఓ - షేక్ రియాజ్ , సంధ్య %ు% సునీత , పంచాయతీ కార్యదర్శులు - సైదులు , పి ఏ సి యస్ చైర్మన్ కోటిరెడ్డి %ు% మండల రైతులు ఈ సంబరాల్లో పాల్గొన్నారు.

## నిబంధనల పేరిట రైతు రుణమాఫీ ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ సర్కారు

హైదరాబాద్,జూలై18 అక్షరం న్యూస్)



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పి తీరా అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను విస్మరిస్తూ నేడు జీవోల పేరుట రైతులను అయోమయ పరిస్థితిలకు గురి చేస్తున్నారని భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు మొలుగు పూర్ణచందర్ ఆవేదన వ్యక్తం చేశారుప్రభుత్వ జీవో ప్రకారం రేషన్‌కార్డు ఆధారితంగా ఉన్నవారందరినీ ఒకేకుటుంబంగా పరిగణించి, కుటుంబంలో ఒక వ్యక్తికే రుణమాఫీ వర్తింపజేయడం వలన వివాహం తరువాత కుటుంబంతో విడిపోయిన వారికి రుణమాఫీ వర్తించదనీ, ఆదార్‌కార్డు, పాస్‌బుక్ డేటా, పిడిఎస్(రేషన్‌కార్డు డేటా) ఒకటిగా ఉన్న వారికే వర్తింపచేశారనీ పాస్‌బుక్, రేషన్ కార్డు లేని కుటుంబాలు లక్షల్లో ఉన్నాయనీ పాసు పుస్తకాల కొరకు ధరణిలో 12 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నట్లు ప్రభుత్వ ప్రజాపాలన సర్వేలో తేలిందనీ గుర్తు చేశారు. అలాగే రేషన్‌కార్డుల కొరకు దరఖాస్తు చేసుకున్న వారు కూడా లక్షల సంఖ్యలో ఉన్నారనీ, ప్రభుత్వ జీవో ప్రకారం పాస్‌బుక్, రేషన్‌కార్డు ఉన్న వారికే వర్తింపజేయడం సరికాదన్నారు. వ్యవసాయం కొరకు రుణం తీసుకున్న సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్స్ (స్వయం సహాయక బృందాలు) జాయింట్ లయబిలిటీ గ్రూప్, రైతు మిత్ర గ్రూప్,కౌలుదారులకు ఇచ్చిన లోన్ ఎలిజబిలిటీ కార్డు ఉన్న వారికి రుణ మాఫీ వర్తించదని ప్రకటించడం ఎంతవరకు సమంజసం అని వాస్తవానికి ఈ నాలుగు గ్రూపుల్లోని వారు అత్యంత పేదలే కాక దళిత, గిరిజన, వెనుకబడిన వర్గాలకు చెందిన వారే ఎక్కువ అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పి తీరా అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను విస్మరిస్తూ నేడు జీవోల పేరుట రైతులను అయోమయ పరిస్థితిలకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారుప్రభుత్వ జీవో ప్రకారం రేషన్‌కార్డు ఆధారితంగా ఉన్నవారందరినీ ఒకేకుటుంబంగా పరిగణించి, కుటుంబంలో ఒక వ్యక్తికే రుణమాఫీ వర్తింపజేయడం వలన వివాహం తరువాత కుటుంబంతో విడిపోయిన వారికి రుణమాఫీ వర్తించదనీ, ఆదార్‌కార్డు, పాస్‌బుక్ డేటా, పిడిఎస్(రేషన్‌కార్డు డేటా) ఒకటిగా ఉన్న వారికే వర్తింపచేశారనీ పాస్‌బుక్, రేషన్ కార్డు లేని కుటుంబాలు లక్షల్లో ఉన్నాయనీ పాసు పుస్తకాల కొరకు ధరణిలో 12 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నట్లు ప్రభుత్వ ప్రజాపాలన సర్వేలో తేలిందనీ గుర్తు చేశారు. అలాగే రేషన్‌కార్డుల కొరకు దరఖాస్తు చేసుకున్న వారు కూడా లక్షల సంఖ్యలో ఉన్నారనీ, ప్రభుత్వ జీవో ప్రకారం పాస్‌బుక్, రేషన్‌కార్డు ఉన్న వారికే వర్తింపజేయడం సరికాదన్నారు. వ్యవసాయం కొరకు రుణం తీసుకున్న సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్స్ (స్వయం సహాయక బృందాలు) జాయింట్ లయబిలిటీ గ్రూప్, రైతు మిత్ర గ్రూప్, కౌలుదారులకు ఇచ్చిన లోన్ ఎలిజబిలిటీ కార్డు ఉన్న వారికి రుణ మాఫీ వర్తించదని ప్రకటించడం ఎంతవరకు సమంజసం అని వాస్తవానికి ఈ నాలుగు గ్రూపుల్లోని వారు అత్యంత పేదలే కాక దళిత, గిరిజన, వెనుకబడిన వర్గాలకు చెందిన వారే ఎక్కువ అన్నారు ఏదైతే ఎన్నికల హామీల్లో రెండు లక్షల రుణమాఫీ అని చెప్పారో అదేవిధంగా ఎటువంటి నిబంధన లేకుండా రైతులందరికీ న్యాయం చేయకురే విధంగా ఏకకాలంలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు

## శభాష్ !!పూర్ణ, రమేష్, కిషన్ రావు !!



పిచ్చికుక్క బారి నుండి ప్రజలను కాపాడే యత్నం !!

రాత్రంతా జాగారం !!

హైదరాబాద్,జూలై18 అక్షరం న్యూస్)

బుధవారం సాయంత్రం.. ఓ పిచ్చికుక్క జమ్మికుంట మీదుగా హుజురాబాద్ లో ఎంట్రీ.. హుజూరాబాద్లో శునకం స్వైరవిహారం.. కనిపించిన వారిని దాడిచేస్తూ. కరుస్తూ.. భయభ్రాంతులకు గురి చేసింది.. మహిళలు, పిల్లలు, యువకులు సుమారు యాభై మంది వరకు పిచ్చి కుక్క దాడిలో గాయపడ్డారు..

పిచ్చికుక్క ఎప్పుడు వస్తుందో.. ఎవరిపై దాడి చేస్తుందోనని భయాందోళనలు వ్యక్తమయ్యాయి.. కుక్క బారి నుండి ప్రజలను కాపాడేందుకు స్థానిక బీ ఆర్ ఎస్ నేతలు మొలుగు పూర్ణచందర్, ముక్క రమేష్ రాత్రంగా జాగారం చేసారు. ద్విచక్రవాహనాలపై కట్టెలు పట్టుకుని తిరుగుతూ.. అందరిని అప్రమత్తం చేసారు...

పిచ్చికుక్క గురువారం వేకువజామునే కనిపించింది.. మున్సిపాలిటీ సూపర్వైజర్ ప్రతాప రాజు, రమేష్, కుమార్.. ప్రజలు తెగించి కుక్కను పట్టుకునే ప్రయత్నం చేసారు.. అయినా కుక్క అతని కడుపుపై కరిచింది.. మున్సిపల్ సానిటరీ సూపర్వైజర్ కిషన్ రావు గారు.. సిబ్బందిని అప్రమత్తం చేసి.. కుక్క బారి నుండి ప్రజలను కాపాడేందుకు కృషి చేసారు.. చివరికి కుక్కను సిబ్బంది, ప్రజల సహాయంతో మట్టుబెట్టారు.. ఈ విషయంలో సహకరించిన మున్సిపల్ కార్యవర్గానికి, అధికారులకు, సిబ్బందికి ప్రజలు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## ముందు జాగ్రత్తగా ప్రజలను అప్రమత్తం చేసేందుకు పోలీసుల విజ్ఞప్తి




హైదరాబాద్,జూలై18 అక్షరం న్యూస్)

చింతలపాలెం ఎస్సై సైదిరెడ్డి మాట్లాడుతూ

హైవే నుండి లోపలకు గ్రామాలకు వెళ్లే రోడ్డు పక్కగా ఉండే పొలాల్లో ఒంటరిగా పని చేసుకుంటున్న వారి వద్దకు సహాయం కావాలంటూ గుర్తు తెలియని యువకులు (వయస్సు సుమారు 24-28 సం౹౹ రాలు) నలుపు/ఎరుపు రంగు కలర్ లో ఉన్న మోటార్ సైకిల్ పై వచ్చి మెడలోని గొలుసులను తెంపుకొని వెళ్లుచున్నారు. గుర్తు తెలియని యువకులు ఎవరైనా మీ గ్రామాల్లో బైక్ పై తిరుగుతున్నట్లయితే, వెంటనే 100 కి కానీ లేక యస్ ఐ కి 8712686047 ఫోన్ చేయగలరు

దయచేసి ప్రజలు అప్రమతంగా ఉండి, అనుమానితులను పట్టుకోవడం కోసం పోలీసులకు సహకరించవల్సిందిగా విజ్ఞప్తి

# ఎమ్మెల్యే కార్యాలయం ముందు వివోఏ ఆశల నిరసన

**- అసెంబ్లీ సమావేశాల్లో చర్చిస్తం ఎమ్మెల్యే హామీ**

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జులై 18/ అక్షరం న్యూస్ :** భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు తమ డిమాండ్ల పరిష్కారం కోసం సిఐటియు ఆధ్వర్యంలోధర్నా నిర్వహించిన వివో ఏ,లు ఆశా ,కార్యకర్తలు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని ధర్నా నిర్వహించగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తెల్ల%శీ% వెంకటరావుగారు క్యాంప్ కార్యాలయానికి వచ్చి వారి సమస్యలు అడిగి తెలుసుకుని వారి వినతిపత్రాన్ని స్వీకరించినారు అనంతరం ఎమ్మెల్యే తెల్లం మాట్లాడుతూ వివో ఏలు అతి తక్కువ వేతనం కేవలం 5000 రూపాయలకే పనిచేయటం చాలా బాధాకరమని అలాగే ఆశా కార్యకర్తలు కూడా 24 గంటలు పని చేస్తున్నారని వారి సమస్యల మీద నాకు పూర్తి అవగాహన ఉందని నేను గతంలో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో డాక్టర్ గా పనిచేసినప్పుడు వారి ఇబ్బందులు స్వయంగా పరిశీలించినానని వారి సమస్యలపై ఈనెల 24 నుండి జరగబోవు అసెంబ్లీ సమావేశాల్లో తప్పనిసరిగా ఈ సమస్యలను ప్రస్తావించి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చినారు. అనంతరం ఆశ వివో ఏ లను ఉద్దేశించి సిఐటియు జిల్లా కోశాధికారి జి పద్మ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబీ నర్సారెడ్డి లు మాట్లాడుతూ గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వివోఏలు ఆశాలు అనేక రోజులు సమ్మె చేసి ఆ సమ్మె సందర్భంగా ఆనాటి ప్రభుత్వం ఇచ్చినటువంటి వాగ్దానాలను అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఆనాడు అనేక శిబిరాలకి కాంగ్రెస్ నాయకులు వచ్చి మేము అధికారంలోకి వస్తే తప్పనిసరిగా ఈ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినారు అని కావున తక్షణమే వివో ఏ లను ఆషా కార్యకర్తలను రెగ్యులర్ వర్కర్లుగా గుర్తించాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని, పని భద్రత కల్పించాలని, రావలసిన బకాయిలన్నీ వెంటనే విడుదల చేయాలని , పని భారం తగ్గించాలని , డిమాండ్లతో ఈ ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నందున వీటిని వెంటనే ఆనాడు వాగ్దానం చేసిన ఈ ప్రభుత్వం అమలు జరపాలని ఈ ప్రభుత్వాన్ని కోరారు. ఈ నెల 24 నుండి జరగబోయే అసెంబ్లీ సమావేశాలలో వీరి ఎజెండాలను పెట్టి చర్చించి పరిష్కరించాలని కోరారు. లేనియెడల భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివో ఏ ల జిల్లా ట్రెజరర్ చంద్ర లీల భద్రాచలం అధ్యక్షురాలు వెంకటలక్ష్మి చర్ల అధ్యక్ష కార్యదర్శులు అనురాధ మీన ఆశ బాధ్యులు అలివేలు వెంకట నరసమ్మ సిఐటియు నాయకులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలి

**- గ్రామ పంచాయతీ పరిధిలో ప్రతి వార్డులో హెల్త్ క్యాంపులు నిర్వహించాలి**
**- గ్రామపంచాయతీలో ప్రతి కుటుంబానికి దోమతెరలు పంపిణీ చేయాలి**
**- మురుగు నీటి వ్యవస్థ పై శాశ్వతంగా మాస్టర్ ప్లాన్ రూపొందించాలి**
**- గ్రామ సభలో ప్రజా సమస్యలపై బిఆర్ఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పణ**

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జులై 18/ అక్షరం న్యూస్ :** గ్రామపంచాయతీలో జరుగుతున్న గ్రామసభ లో భద్రాచలం పట్టణంలో నెలకొన్న ప్రజా సమస్యలపై అన్ని వార్డులలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టాలని అదేవిధంగా గ్రామపంచాయతీలో సీజనల్ వ్యాధు లు ప్రబలకుండా ప్రతి వార్డులో హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి మురుగు కాలువల మరమ్మతులు చేయడం ద్వారా వర్షాకాలం రోడ్ల మీదికి వరదరాకుండా మురుగు నీటి వ్యవస్థ పై మాస్టర్ ప్లాన్ రూపొందించాలని వివిధ ప్రజా సమస్యలపై బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఆకోజు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో రెవెన్యూ డివిజనల్ అధికారి దామోదర్ రావు కి వినతి పత్రం సమర్పించారు. సందర్భంగా రెవిన్యూ డివిజన్ అధికారి వినతి పత్రం తీసుకొని సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగం కృషి చేస్తుందని అన్నారు. ఈ వినతిపత్రం సమర్పించిన వారిలో బిఆర్ఎస్ మండల నాయకులు డానియల్ ప్రదీప్. కాపుల సూరిబాబు .గోసుల శ్రీనివాస్ .నరసమ్మ ఆదివాసి నాయకుడు కోర్స చిట్టిబాబు దొర ఉన్నారు.



# విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

**-ఎక్సైజ్ సీఐ ఏ.అశోక్ కుమార్**

**చొప్పదండి/ కరీంనగర్, జులై 18 (అక్షరం న్యూస్ ):** విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటే మంచి భవిష్యత్తు సిద్ధిస్తుందని కరీంనగర్ రూరల్ ఎక్సైజ్ సీఐ ఏ అశోక్ కుమార్ అన్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన గంజాయి వద్దు ఆరోగ్యం వద్దు అనే అంశంపై విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థి దశలో చెడు అలవాట్లు ఉండడం వలన వారి జీవితంలో ఎన్నో సంఘటనలు చోటుచేసుకుని జైలు పాలు అవుతున్నారని అన్నారు. గంజాయి మత్తు పదార్థాలను తీసుకోవడం వలన వారి ఆరోగ్యం నశించిపోతుందని అన్నారు. దాని వలన అనారోగ్య సమస్యలు ఉత్పన్నం అవుతాయని తెలిపారు మత్తు పదార్థాలను సేవించి పట్టుబడిన వారికి ఆరు నెలల నుండి 20 సంవత్సరాల వరకు జైలు శిక్ష విధిస్తారని విద్యార్థులకు వివరించారు. ప్రతి విద్యార్థి సన్మార్గంలో ప్రయాణించి తల్లిదండ్రులకు చదువు చెప్పిన గురువులకు కీర్తిని గడించి పెట్టాలని సూచించారు. యువకులు చెడు వ్యసనాలకు బానిసై వారి బతుకును నాశనం చేసుకోవద్దని సూచించారు. యువత ఏదో ఒక పనిలో నిమగ్నమై ఆర్థిక స్వావలంబనలోవిజయాన్ని సాధించుకోవాలని సూచించారు. విద్యార్థులు నిర్దిష్ట ప్రణాళికను ఏర్పాటు చేసుకొని విద్యారంగంలో రాణించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మత్తు పానీయాలను సేవించమని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై లక్ష్మణ్, హెడ్ కానిస్టేబుల్ భూమయ్య,కానిస్టేబుళ్లు అశోక్,అనిల్, స్వప్న, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.



# నిరుపేదల అంత్య క్రియలకు బాసటగా నిలుస్తున్న రామకృష్ణ సేవా సమతి

**-నిరుపేదల అంత్యక్రియాలకు, ఇతర ఖర్చులకి**
**-ఆర్థిక సహాయం చేస్తున్న రామకృష్ణ సేవా సమితి చొప్పదండి వారు**
**-మానవసేవే మాధవసేవ మాధవ సేవగా సర్వ ప్రాణి సేవ**
**-భగవాన్ శ్రీ రామకృష్ణ పరమహంస గారి దివ్య**
**-ఆశీస్సులతో స్వామి వివేకానంద బోధనలు మరియు రచనలప్రేరణచే**

**చొప్పదండి/ కరీంనగర్,జులై 18 (అక్షరం న్యూస్ ):** చొప్పదండి పట్టణములోని పోలీస్ స్టేషన్ ఎదురు గల్లీలో నివాసం ఉంటున్న జంగం తార అనే నిరుపేద ఒంటరి మహిళ సోమవారం రోజున తుది శ్వాస విడిచింది. వారి సమీప బంధువులు దహన సంస్కారాలకు గాను ఆర్థిక సహాయం గురించి రామకృష్ణ సేవాసమితి వారిని సంప్రదించగా గురువారం రోజున రామకృష్ణ సేవా సమితి సభ్యులు ఉడుత శంకరార్య 1000 రూపాయలు అలాగే గుప్త దానం 1000 రూపాయలు,కొల్లూరి ఆనందం గ 500 రూపాయలు , పడకంటి కృష్ణ 500 రూపాయలు, మిగతా దాతలు ఆడెపు రమేష్ గ 1000 రూపాయలు,బొద్దుల స్వామి 500 రూపాయలు,మాటేటి లక్ష్మీనారాయణ 500 రూపాయలు మొత్తము కలిపి 5000 రూపాయలును సేవా సమితి ప్రధాన సలహాదారు కొల్లూరి ఆనందం చేతులమీదుగా ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి అధ్యక్షులు కొక్కుల కనకయ్య, కార్యదర్శి సిరిపురం గంగారాం లు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాల పట్ల శ్రద్ధ చూపాలి



**- శిథిలావస్థకు చేరిన భవనం**
**- జరగరాని ఘటన ఏదైనా జరిగితేనే అధికారులు నాయకులు స్పందిస్తారా.?**

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 18/ అక్షరం న్యూస్ :** సర్కార్ బడులను కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దుతామంటున్న పాలకుల మాటలు నీటి మూటలుగానే మిగిలిపోతున్నాయి. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల ప్రాణాలతో అధికారులు చెలగాటమాడుతున్నారని వట్టినాగులపల్లి బీఆర్ ఎస్ పార్టీ నాయకులు బక్కని సాయి ఆరోపించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ పాఠశాలలో సుమారు 500 మంది విద్యాభ్యాసం చేస్తున్నారన్నారు. పాఠశాలలో సరైనతరగతి గదులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కానీ పాఠశాల తమ పిల్లలను పంపించాలంటేనే విద్యార్థుల తల్లిదండ్రులు వణికి పోతున్నారన్నారు. అసలే వర్షాకాలం కావడంతో పెచ్చులూడుతున్న తరగతి గదుల్లో బిక్కుబిక్కుమంటూ విద్యార్థులు విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారన్నారు.

పాఠశాలలో నెలకొన్న సమస్యలు అధికారులు కానరాకపోతే ఇంకెవరికి చెప్పుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ప్రజా ప్రతినిధులు స్పందించి విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు ఆయా గ్రామాల్లోని ప్రజలు కోరుతున్నారు. కావున అధికారులు నాయకులు స్పందించి సమస్యను సత్వరమే పరిష్కరించాలని ఆయన కోరారు.




## ప్రీ పాఠశాల సిలబస్ పై పిల్లలకి అవగాహనా



**చొప్పదండి/ కరీంనగర్,జులై 18(అక్షరం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా చొప్పదండిపట్టణం లోని రాంనగర్ లో వున్న అంగన్వాడి సెంటర్ లో అమ్మ మాట - అంగన్వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. ముప్పై నెలల వయస్సు వరకు వున్న పిల్లల ఇంటింటికి వెళ్లి ప్రీ -పాఠశాల సిలబస్ పై అవగాహనా కల్పించారు. అలాగే అంగన్వాడీ కేంద్రం లో నమోదు చేయించారు. ఈ కార్యక్రమం లో చొప్పదండి మున్సిపాలిటీ వార్డు స్పెషల్ ఆఫీసర్ పీ. సాగర్, ఆర్పీ పద్మ, స్థానిక అంగన్వాడీ టీచర్ డీ. మల్లీశ్వరి లు హాజరు అయినారు.

## జ్యోతిష్మతి కళాశాల ఆణిముత్యాలు


K. Uday Kumar
HT No: 21275A0521


G Prashanth
HT No: 20QK1A0548


K Sai Krishna
HT No: 20QK1A0527

**కరీంనగర్, తిమ్మాపూర్ జూలై 18 (అక్షరం న్యూస్):** తిమ్మాపూర్ మండల పరిధిలోని జ్యోతిష్మతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ అటానమస్ కళాశాల కు చెందిన విద్యార్థులు కే. ఉదయ్ కుమార్, జి ప్రశాంత్, కే సాయి కృష్ణ, టాటా కన్సల్టెంట్స్ సర్వీస్ కంపెనీ లిమిటెడ్ లో గ్రేడ్ సి1 లో సిస్టం ఇంజనీర్ గా ఉద్యోగాలు సాధించారు వీరి యొక్క వార్షిక వేతనం ఏడు లక్షలు ప్యాకేజ్ కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్ రావు విద్యార్థులను అభినందించారు. కష్టపడి చదివితే ఎంతటి ఉద్యోగం అయినా సాధించవచ్చు భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలంటే కష్టపడి చదివి మంచి కంపెనీలో ఉద్యోగాలు సాధించాలి వారిని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులందరూ కష్టపడి చదవాలని ఆకాంక్షించారు. ఈ విద్యార్థులను కరెస్పాండెంట్ సెక్రటరీ జువ్వాడి సుమిత్ సాయి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె ఎస్ రావు డీన్ అకాడమిక్ డాక్టర్ పీకే వైశాలి వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు అభినందించారు.

## మెనూర్ గ్రామంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



**మద్నూర్ / జులై 18 ( అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** మద్నూర్ మండలం మెనూర్ గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కాంతారావు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. గురువారం రోజున మొఘ చౌరస్తా వద్ద గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగారాం (మారేపల్లి ), సురేష్ జూబ్రే, అశోక్ పటేల్ జంషెడ్ వార్, విట్టల్ గురూజీ (మాజీ సర్పంచ్ ), రైస్ ఖాన్, సాయి బాబా కామట్ వార్ ఆధ్వర్యంలో రైతులకు రుణమాఫీ సంబురాల సందర్భంగా ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి సంబురాలు నిర్వహించుకోవడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలను అనుసరంగా 2 రెండు లక్షల రుణమాఫీ పథకం ఒక లక్ష రూపాయలతో ప్రారంభించడం జరిగిందని తెలిపారు. 2 లక్షల రుణమాఫీ రైతులకు 15 ఆగస్టు కంటే ముందే రుణమాఫీ చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ గ్రామాలలో రైతులా యొక్క రుణాలు మాఫీ కావడం తో రైతులు కాంగ్రెస్ పార్టీ పాలన పట్ల సంతోష వ్యక్త పర్చడం జరుగుతుంది. గత బి. ఆర్. ఎస్. ప్రభుత్వం రైతులకు ఒక లక్ష రూపాయలు మాఫీ చేయకుండా మోసం చేయడం జరిగిందని రైతులు తమ ఆవేదనను తెలియజేయడం జరుగుతుంది. పేదల సంక్షేమం, రైతుల అభివృద్ధి లో కేవలం కాంగ్రెస్ పార్టీ మద్దతు పలుకుతూ రైతుల యొక్క రుణ బారాన్ని మాఫీ చేసి రైతులకు అండగా ఉండటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో మెనూర్ గ్రామ రైతన్నలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## రైతురాజ్యం కాంగ్రెస్‌తోనే సాధ్యం

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి**



**కరీంనగర్, తిమ్మాపూర్ జూలై 18 (అక్షరం న్యూస్):** తిమ్మాపూర్ మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏకకాలంలో రూ. 2 లక్షల రైతు భరోసా కల్పించినందుకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతులు, కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేస్తూ, సీట్లు పంచుతూ టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.అనంతరం తిమ్మాపూర్ రైతు వేదిక నుండి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి మాట్లాడుతూ ..కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలో భాగంగా పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని మేనిఫెస్టో విడుదల చేసింది.. ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు 11 లక్షల రైతులకు 7 వేల కోట్లను విడుదలచేసిందని,మిగతా రైతులకు నెలాఖారున లక్ష 50 వేలు, ఆగస్టు మొదటి వారంలో రెండు లక్షల రుణమాఫీ చేసి తీరుతుందని ఆశభావం చేశారు . కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హమిలో భాగంగా ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని, మాట ఇచ్చి నిలబెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డికి రైతుల పక్షాన, కాంగ్రెస్ పార్టీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందని, రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన సంతోష్ నగర్ యూత్ సభ్యులు



**చొప్పదండి/ కరీంనగర్, జులై 18 (అక్షరం న్యూస్ ):** చొప్పదండి పట్టణంలోని సంతోష్ నగర్ కు చెందిన బుర్ర రాజు అనారోగ్యంతో మృతి చెందగా సంతోష్ నగర్ యువజన సంఘం సభ్యులు రూ. 5600 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా యువజన సంఘం సభ్యులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన బుర్ర రాజు అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, వార్డులోని యువకులందరూ ఇచ్చిన విరాళాలు తో 5600 రూపాయలు రాజు కుటుంబ సభ్యులకు అందించామని తెలిపారు. రాజు కుటుంబాన్ని ఆదుకోవడానికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీకట్ల గంగరాజు ,పిట్టల రాజు, చీకట్ల కనకరాజు, ఉత్తర్ల శ్రీనివాస్ ,బీన వేణి రాజు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం పోస్ట్ కార్డ్ ఉద్యమం



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -18(అక్షరం న్యూస్ ): ముస్తాబాద్ మండల కేంద్రం లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పటు చేయాలని జూనియర్ కళాశాల విద్యార్థుల చేత సామాజిక నాయకులు చింతోజు బాలయ్య పోస్టు కార్డు ఉద్యమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్తాబాద్ లో డిగ్రీ కళాశాల లేకపోవడంతో పట్టణాలకు వెళ్లి చదివే స్తోమత లేని నిరుపేద కుటుంబాల విద్యార్థులు చదువుకు దూరమై పొలాల బాట పడుతున్నట్లు తెలిపారు. ఎన్నోసార్లు పాలకులకు పదుల సంఖ్యలో వినతులు ఇచ్చిన ఫలితం లేదని వాపోయారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి విద్యార్థులు పోస్ట్ కార్డు లు పంపించారాని తెలిపారు,కళాశాల ఏర్పటు కోసం వివిధ పద్ధతుల్లో ఉద్యమం చేపడతామని. హెచ్చరించారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**- మున్సిపల్ చైర్మెన్ నాగపూర్ణ శ్రీనివాస్**



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 18/ అక్షరం న్యూస్ : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు మొక్కలు నాటాలని మున్సిపాలిటీ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అన్నారు. గురువారం కోకాపేట్ 5 వ వార్డు రాజీవ్ గృహకల్ప కాలనీలో వన మహోత్సవంలో భాగంగా జామ మొక్కలు, మల్లె మొక్కలు, గులాబి మొక్కలు, మామిడి మొక్కలు, నిమ్మ మొక్కలు, దానిమ్మ మొక్కలు, ఉసిరి మొక్కలను ఇంటి ఇంటికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ వైస్ చైర్మెన్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ.. ప్రజల సహకారంతోనే వన మహోత్సవం విజయవంతమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, వైస్ ఛైర్మన్ గోపాల విజయ్ బాబు, కౌన్సిలర్లు జి శివారెడ్డి, సంప్రీత్, వార్డు ఆఫీసర్ మహిపాల్, శానిటేషన్ సూపర్‌వైజర్ బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సహకారంతోనే వన మహోత్సవం విజయవంతం

**- మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్**



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 18/ అక్షరం న్యూస్ : ప్రజల సహకారంతోనే వన మహోత్సవం కార్యక్రమం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విజయవంతమవుతుందని కార్పొరేషన్ మేయర్ మద్దెల లతాప్రేమ్‌గౌడ్ అన్నారు. గురువారం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీలో చెట్లు నాటే కార్యక్రమంలో మేయర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. భవిష్యత్తు తరాల కోసం ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కేఆర్ కే ప్రసాద్ రావు, అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, ఇన్స్పెక్టర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఉపాధ్యాయుల డిమాండ్లను పరిష్కరించాలి

**- కన్నయ్య గారి గోవర్ధన్ యాదవ్**



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 18/ అక్షరం న్యూస్ : ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయులకు యాబై శాతం ఫిట్మెంట్, పీఆర్సీలను ప్రకటించాలని పీఆర్‌టీయూటీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కన్నయ్య గారి గోవర్ధన్ యాదవ్ డిమాండ్ చేశారు. రాజేంద్రనగర్ మండలంలో సభ్యత నమోదు వారోత్సవాలు జిల్లా శాఖ అధ్యక్షులు కన్నయ్య గారి గోవర్ధన్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రంగారెడ్డి జిల్లా శాఖలో సభ్యత నమోదు చేసుకుందాం సభ్యత్వ పక్షోత్సవాలను విజయవంతం చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. జీవో నెంబర్ 11, 12 సవరించి బిఈడి అర్హత కలిగిన ఉపాధ్యాయులకు పీఎస్ హెచ్ ఎం పోస్టులు కల్పించాలన్నారు. పదివేల పిఎస్ హెచ్‌ఎం పోస్టులు ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్స్ వెంటనే క్లియర్ చేయాలన్నారు. ఇప్పటికి పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను వెంటనే ప్రకటించాలని జిల్లా శాఖ పక్షాన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ చారి, అల్లవల్లి, మాజీ అధ్యక్షులు సుదర్శన్, అసోసియేట్ అధ్యక్షుడు అధ్యక్షులు సురేష్, కేశంపేట్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ సాగర్, చేవెళ్ల మండల అధ్యక్షులు సత్తయ్య గౌడ్, చింతం వెంకటయ్య, పవన్ కుమార్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలి







**- మాదకద్రవ్యాల పై విద్యార్థుల్లో అవగాహన కల్పించిన 3వ పట్టణ సీఐ: శివప్రసాద్**

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జులై.18 /అక్షరం న్యూస్: మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్ నాశనమ వుతుందని, మాదకద్రవ్యాల నివారణకు సమష్టిగా కృషి చేయాలని 3పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ శివప్రసాద్ అన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, డిఎస్పీ ఆదేశాల మేరకు రామచంద్ర హైస్కూల్ విద్యార్థులతో గురువారం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగంతో పిల్లల భవిష్యత్ అంధకారంగా మారుతుందని, వాటికి దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ నాశనమవుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్పవాళ్ళను చేయాలనే ఆశతో ఉంటే కొంత మంది యువత డ్రగ్స్‌కు అలవాటు పడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాలను విద్యార్థులకు తల్లితండ్రులు వివరించాలని, మత్తు పదార్థాలకు సంబందించిన సమాచారం తెలిస్తే సమీపంలో పోలీస్ వారికి తెలియజేయాలని సూచించారు.

# రాజకీయాల నుండి వనమా కుటుంబం ఎన్నటికీ దూరం కాదు

**- కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలకు ఒకేసారి రూ. 225 కోట్లు మంజూరు చేయించిన ఘనత వనమాకే దక్కుతుంది**
**- ఎన్ని ప్రతిఘటనలు ఎదురైనా, ఎన్ని అవాంతరాలు ఎదురైనా రాజకీయాలనుండి తప్పుకునే ప్రసక్తే లేదు : వనమా రాఘవ**
**- మళ్ళీ రాష్ట్రంలో అధికారం బీఆర్ఎస్ పార్టీ దే**



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జులై.18/ అక్షరం న్యూస్: వనమా కుటుంభాన్ని నమ్ముకుని 40 సంవత్సరాల నుండి మాతో ఉంటున్న అభిమానులు, కార్యకర్తల కోసం చివరిదాకా పనిచేస్తామని మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు తనయుడు వనమా రాఘవ స్పష్టం చేశారు. గురువారం కొత్తగూడెం పట్టణ రామాంజనేయ కాలనీ లోని టిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో అభిమానులు ముఖ్య నాయకులతో వనమా రాఘవ సమావేశమై మాట్లాడుతూ కెసిఆర్, కేటీఆర్ మా నాయకులని , కొత్తగూడెం నియోజకవర్గం వనమా కుటుంబానికి తల్లి లాంటిదని , గత బీఆర్ ఎస్ ఎమ్మెల్యే గా వనమా ఉన్నప్పుడు మంజూరు చేయించిన విధులతోనే కొత్తగూడెం నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ఇప్పుడు జరుగుతున్నాయని, కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలకు ఒకేసారి రూ. 225 కోట్లు మంజూరు చేయించిన ఘనత వనమాకే దక్కుతుందని ,బీఆర్ఎస్ పార్టీ మరియు వనమా దెగ్గర లబ్ది పొందిన వారు నేడు పార్టీలు మారుతున్నారని మళ్ళీ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఎంపీపీలు బాదావత్ శాంతి, బుక్యా సోనా, వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి బొమ్మిడి శ్రీకాంత్, మాజీ ఎంపిటిసి కొల్లు పద్మ, కౌన్సిలర్లు రుక్మంతర్ బండారి, అంబుల వేణు, వేముల ప్రసాద్, విజయ్, కో ఆప్షన్ సభ్యులు దూడలు బుచ్చయ్య, టిఆర్ఎస్ నాయకులు బరపాటి శ్రీను, బత్తుల శీను, అశోక్, అరుణ్, ఎండి గౌస్, కాజా, అవునూరి చంద్రయ్య, మేకల నాగబాబు, వినోద్, మహిళా నాయకురాలు నిర్మల, కనకరాజు, నరేందర్, శీను, ఈశ్వర్, మున్నా, దూడల కిరణ్, హమీద్, బొమ్మిడి రమాకాంత్, బొందుగుల శ్రీధర్, మద్దెల సుధీర్, చంద్రశేఖర్, ఉప సర్పంచ్ రవి, గడ్డం వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపట్ల వైద్య ఆరోగ్య శాఖా సిబ్బందిని అప్రమత్తం చేయుండి

**- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని కలిసి వినతిపత్రం అందజేసిన రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ : కొత్వాల**



భద్రాద్రి జిల్లా/ పాల్వంచ /జులై.18/ అక్షరం న్యూస్: రానున్న వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ఏర్పడే సీజనల్ వ్యాధుల నివారణకు వైద్య ఆరోగ్య శాఖా సిబ్బందిని అప్రమత్తం చేయాలనీ డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి భాస్కర్ నాయక్ ను కోరారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు వైద్య శాఖాధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డిఎం.హెచ్. ఓ ను కొత్వాల శాలువా, బొకే లతో సత్కరించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుత తరుణంలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయని, అన్ని ప్రాంతాలు జలమయమవుతున్నాయని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కూడా అధిక వర్షపాతం నమోదు అవుతున్నాయని, జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని , ఇటీవల పాల్వంచ మండలం పరిధిలోని మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన ఉల్వనూరు బంజర పంచాయతీ పరిధిలోని చిరుతానిపాడు గ్రామంలో వింత అంటూ వ్యాధి సోకి ఏజెన్సీ ప్రాంతం యావత్తు భయకంపితులవుతున్నారన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎక్కువ శాతం ఏజెన్సీ గ్రామాలే ఉన్నాయని, ఎక్కువగా గొత్తి కోయలు నివసిస్తూ ఉంటారని, అంటూ రోగాలు సోకి ప్రజలు వ్యాధి గ్రస్తులయ్యే ప్రమాదం ఉందన్నారు. వెంటనే అన్ని మండలాలలోని వైద్య సిబ్బందిని అప్రమత్తం చేయాలనీ జిల్లా వైద్య శాఖాధికారిని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వై. వెంకటేశ్వర్లు, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతివర్ధన్, శిరసాని రమణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీ చారిత్రాత్మకం

**- రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం**




భద్రాద్రి జిల్లా /పాల్వంచ/ జులై.18/ అక్షరం న్యూస్: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 2 లక్షల రుణమాఫీ పథకం రైతులకు వరం అని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గురువారం పాల్వంచ మండలం జగన్నాధపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు సంబురాలు నిర్వహించారు. భారత పార్లమెంట్ ప్రతిపక్ష నేత (లీడర్ ఆఫ్ అపోజిషన్), అఖిల భారత కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ల చిత్రపటా లకు పాలాభిషేకం చేశారు. కృతజ్ఞత ప్రదర్శన నిర్వహించి, బాణాసంచా పేల్చారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిధిగా హాజరై కొత్వాల మాట్లాడుతూ ఎన్నికల వాగ్దానాలలో భాగంగా కాంగ్రెస్ ప్రకటించి, ఆచరణలో పెడుతున్న 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ చారిత్రాత్మకమన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1 లక్ష రూపాయల లోపు రుణమాఫీ సుమారు 28 వేల మంది రైతులకు సుమారు 132 కోట్ల రూపాయల లబ్ది చేకూరిందన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా సాగిస్తున్నదన్నారు. ఆగస్టు 15 తేదీలోగా అర్హులైన వారందరికీ 2 లక్షల రూపాయల రుణమాఫీ చేకూరుతుందన్నారు. అభివృద్ధి కాంగ్రెస్ కే సాధ్యం అని, కాంగ్రెస్ ప్రభుత్వం నిత్యం ప్రజల పక్షాన నిలబడి పరిపాలన సాగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బరపటి వాసుదేవరావు, మాజీ జడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల అధ్యక్షులు కోండం వెంకన్న, సొసైటీ డైరెక్టర్లు కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, భూక్యా కిషన్, జరబన సీతారాంబాబు, కాంగ్రెస్ నాయకులు ఎస్వీఆర్కె ఆచార్యులు, కాల్వ భాస్కరరావు, వై. వెంకటేశ్వర్లు, బాలినేని నాగేశ్వరరావు, భువన సుందర్ రెడ్డి, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, బద్ది కిషోర్, చింత నాగరాజు, కాపర్తి వెంకటాచారి, కలగట్ల నాగిరెడ్డి, సోమా వెంకట్ రెడ్డి, నందా నాయక్, ఉపేందర్ నాయక్, మూడు ఉషరాణి, గంధం నర్సింహారావు, బానోత్ బాలాజీ, రామ్మూర్తి, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతివర్ధన్, వసుమల్ల సుందర్ రావు, కామాచారి, సతీష్, దేవా, ప్రసాద్, మసనం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బంధన్ కల్ రైతు వేదికలో సి ఎం వీడియో కాన్ఫరెన్స్ హాజరైన రైతులు




రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -18(అక్షరం న్యూస్ ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం,అభివృద్ధే లక్ష్యంగా రైతు సంఘర్షణ సభ వేదికగా వరంగల్ డిక్లరేషన లో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ,రేవంత్ రెడ్డి , తుక్కుగూడ మహాసభలో సోనియా గాంధీ ప్రకటించినట్లు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.2 లక్షల వరకు రైతు రుణాలను మాఫీ చేస్తాం అని ఇచ్చిన మాట ప్రకారం ముస్తాబాద్ మండలంలో బంధనకల్ రైతు వేదికలో . రైతు రుణమాఫీ సంబరాలు నిర్వహించారు. రైతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విన్నారు ముఖ్య మంత్రి కాన్ఫరెన్స్ లో రైతుల ను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ మాట ఇస్తే శిలాశాసనమని మరోసారి రుజువైందని అన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ రుణమాఫీ అమలు చేస్తామన్నారు. .రాష్ట్ర సచివాలయం నుంచి రైతులతో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.. ఎన్నికల సమయంలో సోనియా గాంధీ ఇచ్చిన హామీని నెరవేరుస్తున్నట్లు తెలిపారు. రైతులతో ఎంత పొలం ఉందని, అప్పు ఎంత తీసుకున్నారని లచ్చమ్మ అనే మహిళా రైతును అడిగి తెలుసుకున్నారు. ఈరోజు సాయంత్రంలోపు తన మొత్తం రుణం మాఫీ అవుతుందని హామీ ఇచ్చారు. తాను ఎల్లుండి ఢిల్లీకి వెళ్తున్నానని.. సోనియా గాంధీకి ఏమని చెప్పాలని వీడియోకాన్ఫిడెన్స్ ద్వారా అడిగారు. వెంటనే మహిళారైతు ధన్యవాదాలు తెలుపమని చెప్పారు. ఇదిలా ఉంటే స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులు రైతులతో కలిసి సంబరాల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609